8724

శ్రీరస్తు.

"విస్మృతకవులు" 3 వ - సంపుటము.

భద్రభూపాలప్రణీతమగు



నీతిశాస్త్రముక్తావళి.

ఇది

శ్రీసవై రాజా రామేశ్వరరావు

బహిరీబల్వంతుమహాభూపాల్ బహద్దర్ గారి

యాజ్ఞానుసారముగా

మా - రామకృష్ణకవి ఎం - ఏ గారిచేఁ

బరిష్కరింపఁబడి



వనపర్తి

బ్రహ్మవిద్యావిలాసముద్రాక్షరశాలలో

ముద్రితమై ప్రకటింపఁబడినది.



౧౯౧౦

పీఠిక.

ఈచిన్నగ్రంథమును రచించినకవి బద్దెన యనులోకనామము గల భద్రభూపాలుఁడు. ఇతఁడు సూర్యవంశక్షత్త్రియుఁడు; విష్ణుభక్తుఁడు. ఇతనికి నన్నన గంధవారణుఁ డనియు రాజరాజమనోజుఁ డనియు సుధా రవైరోచనుఁ డనియు విశదిశాభరణాంకుఁ డనియు నరేంద్రచతురాన నుండనియు రాజార్హచిహ్నములును కవిబ్రహ్మ యనుకవిత్వబిరుదమును గలవు.

ఇక్ష్వాకువంశ చోళరాజులలోఁ జేరినవాఁడు. ఈ చోళవంశ్యులు కర్ణాటాంధ్రద్రవిళదేశములఁ బాలించి మూఁడు తెగలరాజు లయిరి. వీరిలో ద్రవిడదేశమును బరిపాలించినచోళరాజులు మొదటఁ గావేరీతీరమున శ్రీరంగసమీపమున నుండు "కోడి" యను నుపనామము గలయొఱయూరుపురము రాజధానిగాను పిదపఁ గాంచీపురము ముఖ్యపట్టణముగాను రాజ్యము చేసిరి. వీరిలోఁ బ్రఖ్యాతు లగువారు పరాంతకుఁడు, రాజకేసరి, కులోత్తుంగచోళుఁడు, రాజేంద్రచోళుఁడు, విక్రమచోళుఁడు మొదలగువారు. వీరు ద్రవిళరాజ్యమును జయింపక పూర్వమాంధ్రచోళు లచ్చటఁ బరిపాలించుచుండిరి. వారలలో నొకఁడగు నన్నచోళుఁడను కవిరాజశిఖామణి యాంధ్రకవిత్వమున మిన్నయై యనేకకావ్యముల రచించెను. ఈయాంధ్రచోళులు పరాంతకునిధాటి కోర్వక యుత్తరముగా నొదిగిరి. ఇఁకఁ గర్ణాటకచోళులు కందూరు, వర్ధమానపురము, గండికోట, పుంగనూరు మొదలగుప్రదేశములలోఁ బెక్కుతెగలుగాఁ బరిపాలించిరి. ఈపురములన్నియు నిప్పుడు నైజాము రాజ్యమునందును నాంధ్రదేశమునందే యుండుటవలన వీరిం గర్ణాట చోళులఁగాఁ గొందఱు గ్రహింపఁజాలరు. మొదటఁ గర్ణాటదేశ మెంతవఱకు వ్యాపించెనో యాంధ్రదేశము నెల్ల లేవో యిప్పుడెట్లు భేదించెనో యెఱుఁగవలయును. ఇప్పుడాంధ్రదేశములోఁ జాల

భాగము పశ్చిమదక్షిణభాగములు పూర్వము కర్ణాట ద్రవిళరాజ్యములలోఁ గలసియే యుండెను. ఆంధ్రులే దక్షిణపశ్చిమములఁ జయించుచు నాంధ్రభాషాభివృద్ధి చేయుచుండినందున దాని నాంధ్రదేశముగా గ్రహించుచున్నాము.

కర్ణాటచోళులలోఁ గందూరియుదయచోళుఁ డుదయాదిత్యాలంకారమును, వర్ధమానపురరాజగు గోకర్ణుఁడు గోకర్ణఛంద మనునుత్తమగండఛందమును విరచించిరి. తరువాత నాంధ్రదేశపుఁ జోళులు జయంతి, తనద్రుపురము, విజయవాటి, మొదలగునవి ముఖ్యపురములుగాఁ బాలించిరి. ఆంధ్రచోళులలో వెలనాటిచోళుఁడు తనగుపురమున రాజ్యము సేయుచు నవధానభారతి యను కవివలనఁ గొన్ని కావ్యములు రచింపించినట్టు తోఁచుచున్నది. ఈ చోళవంశములోనివాఁడే నెల్లూరిమనుమసిద్ధియు. ఈ మూఁడు తెగలలోఁ గర్ణాటాంధ్రచోళుల నోరుగంటిరుద్రదేవాదులు జయించి వారిరాజ్యమును నామావశిష్టము చేసిరి. ద్రవిళచోళులును పాశ్చాత్యచాళుక్య పాండ్యయాదవాదులచే నోడింపఁబడిరి. బద్దెనృపాలుఁ డంధ్రచోళులలోఁ జేరి జయంతిలో రాజ్యము సేయుచుండెనని కొన్నియాధారములవలనఁ దోఁచుచున్నదిగాని యొకానొకశాసనములో "కృష్ణవేణానదీతీరదక్షిణ షట్సహస్రవిషయాధీశ్వర వీరమాహేశ్వర కీర్తిసుధాకర గుణరత్నాకర వేంగిచాళుక్య మూలస్తంభరిపుదళితకుంభికుంభ బలయాంగనాగ్రహతోరణ సన్నుతగంధవారణ నామాదిప్రశస్తిసహితం శ్రీమహామండలేశ్వర బద్దచోళనరేంద్ర" అనియున్నది. ఈశాసనము పాశ్చాత్యచాళుక్యుఁడగు భువనైకమల్లుని కాలములోనిది కావున నీతఁడు క్రీ-శ-౧౦౭౦ లో నుండెనని యూహింపవచ్చును. అయిన నట్టివిరుదులు గల వాఁడు కేవలసామంతరాజా లేక స్వతంత్రుఁడా యని

సందేహింపవలసియున్నది. ఈశాసనము చెన్నపట్టణపు లైబ్రరీలోని చరిత్రములలోనిది గావున నమ్మఁదగినదికాదు. అవి యింక నసంశోధితములు. బెజవాడలో "బొద్దన నారాయణ చోళుని శాసనము ౧౧౫౦ క్రీ-శకమున నొకటిగలదు. నారాయణుని తండ్రియగు బొద్దనయే బద్దన యేమో యని సందేహింపఁదగియున్నది. ఈ కవిని మనకు లభించినగ్రంథములలో మొదటఁ జేర్కొన్నకవి యోరుగంటి రుద్రదేవుఁడు. ఇతనికి నూటయఱువదిసంవత్సరములు తరువాత నున్న బంధువు కుమారరుద్రదేవుఁడను పేర నభినవపాణిభట్టను విఖ్యాతితో రామాయణమున నయోధ్యాకాండమును రచియించెను. రుద్రదేవుఁడు క్రీ. శ. ౧౧౬౦ మొదలు రాజ్యము చేసినందున బద్దన తత్సామ్యుఁ డనియే యిప్పటికి నూహింపవలసియున్నది. రుద్రదేవుఁడు ౧౧౯౫ వఱకున్నట్లు పిల్లలమఱ్ఱి శాసనములోఁ గలదు. గణపతి రాజ్యారంభము ౧౧౯౯ అయినందునను మహాదేవుఁడుకూడఁ గొంత కాలము రాజ్యము చేసినట్లు బూదుపూరి శాసనముగలదు గాన రుద్ర దేవుఁడు ౧౧౯౬ ప్రాంతములకే చనిపోయి యుండును. అయిన నిప్పటికి నాకుఁ జాల గావ్యములు లభింపనందున నిక్కవిదేశకాలాదిక విషయ మనిశ్చితపదార్థమని విరమించుచున్నాను.

ఈచిన్నకృతిలోఁ గవిఁ దన్నుఁ దానె సంబోధించుకొనుచున్నాడు. ఈ మర్యాద కర్ణాటభాషలోఁ గలదు. తెనుఁగున వేమన్నశతకము కవి చౌడప్పశతకములోను నిట్టివాడుక కలదు. కొన్నియెడల సంబుద్ధి వాచకములలో నన్నచోడనరేంద్రా యనియుఁ గొమరురభీమా యని యు నున్నది. ఇతనిబిరుదమగు "నన్నగంధవారణ" యనుదానిలో నన్నశబ్దమును నన్నచోడనరేంద్ర యనుటలో నన్నశబ్దముఁ జూడఁగా నితని మొదటిపేరు పెద్దలపేరుగానన్నఁడని తోఁచుచున్నది.

ఆహవమల్లుఁడను చాళుక్యచక్రవర్తికి నమ్మన గంగవారణుఁడనియుఁ గన్నచోళునకు మల్లన గంధవారణుఁడనియు బిరుదములు గలుగుట చూడఁగా నివియే జన్మనామములలో లేక తల్లిదండ్రులు గారాముగాఁ బెట్టిననామములో తెలియరాదు. కుమారసంభవమును రచించిన వాఁడు నన్నెచోళుఁడు. అతఁడు శివభక్తుఁడు. భద్రభూపతి "లక్ష్మీవల్లభ పాదపద్మారాధకుడు" కావున నిద్దఱి నొక్కఁడే యనుటకు వీలువడదు. బద్దెన నన్నెచోళునివంశ్యుఁడో యేమో. శాసనముల శోధింపఁగా నెదుగురు నన్నెచోళులు గలరని తేలినది. పరాంతకునకుఁ బూర్వ మొరయూరు రాజ్య మేలినవారిలో నన్నెచోళుఁడు జంగమ మల్లికార్జునుని కాలమునందున్నవాఁడు ప్రథముఁడు. ఇతఁడు రాజ్యభ్రష్టుఁ డయ్యె ననియు యుద్ధమున మృతుఁ డయ్యె ననియు జంగమమల్లికార్జునచరిత్రమున గలదు. ఇతఁడే కుంభకోణమున మల్లికార్జునమఠమును శ్రీరంగమున నొకమండపమును గట్టె నని యూహింపవలసియున్నది. శ్రీరంగక్షేత్రచరిత్రమున నంపచోళుఁడు మండపము కట్టెనని యున్నది. ఒకవేళ నది ప్రమాదపతితమో యని సందేహింపవలసియున్నది. నంపచోళుఁ డెవ్వఁ డచ్చట రాజ్యము చేసినట్లు గానరాదు. రెండవవాఁ డీబద్దెనన్నెచోళుఁడు. మూఁడవవాఁడు త్రిభువనమల్లునికుమారుఁడగు నన్నెచోళుఁడు. నాల్గవవాఁడు కమ్మనాటి చోడబల్లికిఁ బ్రపితామహుఁడు. ఐదవవాఁడు పొత్తపిమల్లిదేవున కైదవతాతయగు నన్నెచోళుఁడు. జంగమమల్లికార్జునుఁడును నతనిగురు వగుతపోరాశియు శ్రీశైలపశ్చిమద్వార మగు నలంపురి నధిష్ఠానము సెంది కాలాముఖ మను శైవసమయమును వ్యాపింపఁజేయుచు దక్షిణదేశమునఁ జోళరాజుల యాశ్రయము చెందిరి. పుదుకోటలోనికదంబలూరి శాసనమున నీమల్లికార్జునునకు విక్రమకేసరి యనుచోళరాజు దానము లిచ్చిన ట్లున్నది. పండితారాధ్యుఁ

డను పేరు గల జంగమమల్లికార్జునుఁడు వెలనాటిచోడుని నాశ్రయించి తుట్టతుదకు రాజనిగ్రహీతుఁడై కన్నులు పోగొట్టుకొని శ్రీశైలమునఁ దపోనిష్ఠుఁడై యూర్ధ్వనేత్రము వడసి యన్వయపదమును బొందెను. ఈపండితారాధ్యునిశిష్యుఁడే పాల్కురికి సోమనాథుఁడు. రుద్రదేవుని యాస్థానమువాఁడు. వీరిరువురిలో మొదటిమల్లికార్జునుఁడు బ్రహ్మచర్యము పూనినవాఁడు. కాలాముఖగురువులు బ్రహ్మచారులు.

బద్దెనకృతిలోనిపద్యము లనేకలాక్షణికు లుదాహరించిరి. వారలు కవిపేరు చెప్పక యుదాహరించినందునఁ బద్యములమాత్రమే చూచి యవి యెవ్వరివో యని యుపేక్షించుచుంటిమి, గ్రంథమంతయు నామూలము లభింపఁగా నెవ్వరెవ్వరు దీనిఁ జదివిరో కొంత తెలిసినది. ఆదిలో నీతిసారమను గ్రంథమున నితఁడు పూర్వకవిగా స్తుతింపఁబడెను. పిదప మడికిసింగన్నచే రచింపఁబడిన సకలనీతిసమ్మతమున నితనిపద్యములు సుమారు ౬౦ ఉదాహరింపఁబడినవి. తరువాత నళియరామరాయలముత్తాత కంకితమీయఁబడిన శ్రీధరచ్ఛందమునందును గవిసంజీవనియందును రత్నాకరమునందును, వేంకటపతిలక్షణశిరోమణిలోను వీనిపద్యము లుదాహృతము లైనవి. పైగ్రంథములలో నీతిసారము రుద్రదేవుఁడు సంస్కృతాంధ్రములలో రచించెను. మడికిసింగన యెఱ్ఱాప్రెగ్గడకాలమువాఁడు. అప్పటి కీకృతి చాలఁ బ్రఖ్యాతమైనది. దీనిలో ౧౦౪ పద్యములుగా రాజనీతి చెప్పబడినది. ఇతఁడే సుమతిశతకమును రచించె నని ప్రథమపద్యముఁ జూచి నఁ దోఁచునుగాని యీపద్యము నాకులభించినయైదుప్రతులలో నొక్కదానిలోమాత్రమే యున్నది. రెండుప్రతులలో నాద్యంతములు లేవు. ఒక్కటి యేకాశ్వాసరూపముగాను చెన్నపురి భాండాగారప్రతి యాశ్వాసత్రయరూపముగా నున్నది. సుమతిశతకమునకును దీనికిని బాకభేదము గానవచ్చుచున్నది. జాతీయవాచకములలో

భేద మగపడును. సుమతిశతకము రచియించినవాఁడు భీమకవి యనులోకప్రవాదమె కాక సుమతిశతకపుఁ దాళపత్రములలోఁ బ్రథమపద్యము భీమనపేరితోనుండ నేను జూచియున్నాఁడను. ఇతఁడు వేములవాడభీమకవియా లేక ఎడదలువాడభీమకవియా ? నృసింహపురాణ కర్తమాత్రము దాక్షారామవేశ్యలను వర్ణించి నందున వేములవాడభీమకవి యనియె తోచుచున్నది. కొందఱు వేములవాడ యనునది నైజాము రాజ్యములో గోదావరీతీరమున నున్న లేములవాడ యనియు రాజేశ్వరస్వామి భక్తుఁడనియు "లేము లవాడ భీముఁడనలీలగ" "లేములవాడభీమ భళిరే కవిశేఖర సార్వభౌమ నీ వేమని యానతిచ్చితివి" ఇత్యాది చాటువులవలన నిరూపించుచున్నారు. ఈరెండు పద్యముల రలాభేదయతిక్రింద వేంకట కవి సూచించెను. కవిలోకబ్రహ్మ యరుణాచల పురాణములో నన్నయతిక్కనలఁగొలిచి "వాక్ప్రౌఢిలోషితదక్షవాటీమహాస్థానభీము వేములవాడభీముఁ దలచి" యనుటచే దాక్షవాటివాఁడనియే యూహించెదను. కవిరాక్షసుఁ డనువేఱొకకవి భీమేశ్వరున సంకితముగా లక్ష్మీనారాయణవిలాసమును రచించెనఁట. కావున నప్పకవి కవి రాక్షసుఁ డన్నది భీముకవికే యన్వయించినను గవిరాక్షసునియునికి యతనికిఁదెలియదు. కావున సుమతిశతక మెవ్వరు రచించిరో గుర్తెఱుంగవలయును. నీతులు బద్దెననీతులవలె నున్నవి కాని శైలిమాత్రము భేదముగానున్నది. ఇదియును బైయంశమువలెనే యనిశ్చితము.

రాజనీతిగ్రంథము లాంధ్రములోఁ బెక్కులు గలవు. శూద్రకరాజచరిత్ర రచించిన క్షేమేంద్రుఁ డనుకవి చెప్పినముద్రామాత్యమును, రుద్రదేవుని నీతిసారమును, భోజరాజవిభూషణ మనునీతిభూషణము, చారు

చర్య, ప్రాచీనకామందకము, ప్రాచీనపంచతంత్రి, శివదేవయ్యరచితమగు పురుషార్థసారము, ఆరాధ్యదేవరప్రణీతమగు స్మరతత్త్వసారము, మడికిసింగననీతివాక్యావళి, మొదలగునవి. పైవారిలో క్షేమేంద్రుడును భోజరాజును సమకాలికులు. శివదేవయ్య గణపతిదేవుని కాలమువాఁడు. క్షేమేంద్రునిపద్యము తిక్కన కవివాగ్బంధనములో నుదాహరించెను. ఇతఁడే కాశ్మీరదేశమహాకవి యగు క్షేమేంద్రుఁడా లేక మఱియొకఁడా? అతఁడును భోజరాజును బిల్హణుఁడును సమకాలికులే గదా. భోజరాజాంధ్రద్రవిడకర్ణాటములఁ గవిత్వము చెప్పఁజాలెననుట మనకు హృదయానందము గానున్నది. బద్దెననీతి మనోహరమై శైలివిషయమున పై సూచించిన రాజనీతిగ్రంథములలో శ్రేష్ఠమైనది. రెండవది పంచతంత్రి. తరువాత ముద్రామాత్యము, పురుషార్థసార మని చెప్పవచ్చును. కవితాశైలి తెలియుటకొఱకే గ్రంథాంతమున ననుబంధమునఁ బోలికపద్యము లుదాహరించితిని. సుముఖులు చూచి సానలఁ దీర్చిన జాతిరత్నములకును దీరని రత్నములకును గలభేదమును వీనిలో గుర్తింపఁగలుగును.

దీనిలోని భావములు కొన్ని కామందకములోను చాణక్యునియర్థశాస్త్రములోను నీతివాక్యామృతమునందును గలవు. తక్కినవి చాల మనోరమములై గాంభీర్యము గలిగియున్నవి. శబ్దములు ముత్తెములు పోహళించినట్లాహ్లాదకరమయ్యెను "ముదమున సత్కవికావ్యము నదరక విలుకానిపట్టె నమ్మును బరహృద్భిదమై తలయూఁచింపని యది కావ్యమె వానిపట్టినదియుం గరమే" యని చోడుండు చెప్పినట్లు హృదయభేదకమై శిరఃకంపమును బొందించుచున్నవి. "లక్ష్మీలలనయ చుట్టంబు మనుజులకు బద్దెన్నృపా." "ఎత్తినకాలె కాని సిరి కెన్నఁడు నిల్చినకాల నిల్వఁగాఁజిత్తము లేదు" "ధర్మముల్ వాయుదు మూఁడులోకములు పాడగు నన్నన గంధవారణా." "కేవలంబ కాపు నెపాలియించురాజు సిరిఁబొందునె" "సతిసంతె నబల వసుమతి" "మండలము పతియుఁగావడిసుండల క్రియ నుండవలయుఁ గొమరురభీమా." "ఆశ్రితజనసేవకల్పకుజసేవయ" "ధరణియ తల్లి రక్ష గని

నతల్లియ వేల్పు " ఇత్యాదులు సహృదయ వేద్యములు. ఇవి శ్రుతిరంగముల నిరంతర మాలతిసేయుచుండుట యచ్చెరువుకాదు. ప్రాచీన కావ్యముల నన్నిటబంధము చక్కని తెలుఁగుపదములుగలిగి ద్రవిడభాషాసంఘములోని సామాన్యగుణములు పొంది యన్వయాదులయందు సంస్కృతముకంటె భిన్నమైయున్నది. నన్నయభట్టు దక్కతక్కినవారెల్లరు అనఁగాఁ గవిభల్లటుఁడు టెంకణాదిత్యుఁడు బద్దెన క్షేమేంద్రుఁడు శివదేవయ్య తిక్కన కేతనాగులు తత్తద్దేశానుసారముగా జాతీయ వాచకములు ప్రయోగించుచుండిరి. అవి కాలక్రమమునఁ బూర్వకవి కావ్యపఠనాభ్యాసముచేఁ దత్తజ్జాతీయములుఁ దత్తద్దేశీయములు ప్రకృతి ఫలకముల నచ్చువడియుండుటచేఁ దరువాతికవులకావ్యములలోఁ దమకుఁ దెలియరాకయే యవి కవిత్వమునఁ బడుచువచ్చెను. ఇట్లే గ్రాంథికభాషయు లోకములోని పలుకుఁబడియు వేఱయ్యెను. ఇట్టి వ్యత్యాస ముదయింపనినాఁటికాలపుభాషయే పరిశుద్ధమై రసప్రకటన వేళలలో ఋజువుగా హృదయమును నాటును. ఈ యంశము దెలియక క్లిష్టబంధములసారస్య మెక్కుడనుట యంతయాదరణీయము కాదు.

నాల్గుప్రతులతో నేనేకాశ్వాస రూపముగా గ్రంథమంతయు ముద్రించినపిదప నైజామురాజ్యములో నాత్మకూరు సంస్థానాధీశ్వరులు నాకొకప్రతిని వ్రాయనేసి యిచ్చిరి. ఇది సమగ్రమై చాలినంతవఱకు నిర్దోషమైయున్నది. పై నాల్గుప్రతులలో లేనివి దీనిలో ౩౦ పద్యము లెక్కుడుగా నున్నవి. ఈప్రతిని నా కిప్పించిన రాజబంధువులు మ-రా-రా-శ్రీ రామిరెడ్డిగారికిని, మ-రా-రా-శ్రీ కృష్ణారెడ్డిగారికిని తత్సంస్థానాధీశ్వరులగు శ్రీమంతు సవై రాజా శ్రీరామభూపాలు బహద్దరువారికిని నేను కృతజ్ఞతాబద్ధుఁడ ననుట యటుండఁగా తక్కిన భాషాభిమానులుసహిత మించుక వారికి బద్ధులనుట యంతయతిశయోక్తి కాదు. నేను దీని ముద్రించుటలోఁ

గొన్ని స్ఖాలిత్యములును నజ్ఞానమువలనఁ గలుగు దోషములును బడియుండవచ్చును.

" క. అజ్ఞానపమూఢునకు స
ర్వజ్ఞునకుం దక్క దుఃఖవాసన యత్యే
ల్పజ్ఞునకుఁ బాయ దని త
త్త్వజ్ఞులు చెప్పుదు రుదారవైరోచనుఁడా. "

అన్నకవివాక్యము నిక్కమే కదా. నాయుద్దేశ మీవిస్మృతకవి కవితామృతవాహిని విబుధులకు నిరంతరోల్లాసకారిణి కావుటయే కావున వాదోషముల నెత్తిపొడువక నన్ను క్షమింతురుగాక యని దీనిఁ జదువువారి నెల్లరను వినయముతో వేడుకొనుచున్నాఁడను.

నేటికాలమునను మనోహరముగా నూత్నకావ్యములు రచించుకవులు పుట్టనివారు కారు. ఇంపను వాఙ్మయకోశము వ్యాప్తి చెప్పినట్లు అభిన్నముద్రమయియే యున్నది. మహాపతులయుల్ల పవృతపయోధివలెఁ దిరువఁ దరువ నమృతము పుట్టించును. కాని తత్కథనత్కము లగురాజులు మాత్రము జనియింపగిరి. అయిన నాంధ్రభారతికి నధునాతన కవులు కేవలము భాషాదరముచేత నే నూత్నసంతానము కలిగించినను బుట్టి పెరిగి కులదీపములంబోలె నుండుపూర్వసంతతి కేవల మనాదరముచే మృతిచెందఁ జూచుచుండుట శ్రేయోనుబంధి యగునా? ఇట్టియుజ్జీవనభేషజము నరేంద్రులకుఁ దక్క లక్ష్మీకటాక్షబహిష్కృతు లగుపండితులకు సాధ్యముకాదు. ఆంధ్రదేశమున ననేకప్రభుశిరోమణులు పూర్వకావ్యము లుద్ధరించుట శ్రేయస్కర మని తద్భారమును వహించుచున్నను గాలధర్మము ననుసరించి తత్ప్రయత్నములు సర్వావష

ములు గాకున్నవి. చిరకాలముగా నీప్రాంతములోని గ్రంథములలోని విద్యా పరము బహిరంగమైనను నంతరంగమునందును ప్రవర్ధిల్లుచున్నది, వారు తమచవులనెల్ల మాటుపరచి కేవలము తాళపత్రములలో నొదిగియుండు కావ్యరత్నములం గంఠాలంకారములుగా స్వీకరింప ధర్మ మని యెంచుచు ప్రయత్నించుట నాయట్టి విద్యార్థుల కుత్సాహకరము. ప్రస్తుతము వనపర్తి సంస్థానాధీశ్వరులును సవై రాజబహిరీబలవంత మహాభూపాలరాయేత్యాదిబిరుదాంకితులు నగు రాజారామేశ్వరరావుగారు నాచేయు నల్పప్రయత్నములకుం దోడుపాటుగా నుత్పన్నకావ్యముల నన్వేషింప నభిరుచి కలిగి లబ్ధకావ్యములరసాయనము సర్వజనలభ్యముగాం జేయ నుత్సహించి యీచిన్నకృతిని బ్రచురింప నారంభించిరి.

రాజు లాత్మవిషయమున ధనకీర్తిసంతతులను గీర్తిధనమునే యెక్కుడుగా సంపాదింపం గోరవలయును, తదాశ్రితు లగుపండితులుమాత్రము యశఃకిరణముల నుత్పాదించు నిధానము వారలకు వర్ధిల్లం గోరుదురు. ఇంకను బ్రచురింపం దగినవి యుత్తమకావ్యములు పెక్కులు గలవు. నామావశిష్టము లగుమహాకావ్యము లన్వేషణీయము లెన్నియో గలవు. ఇట్టివానిని దడవించి లబ్ధకృతులం వ్యాపింపంజేయ నీప్రభుచూడామణిని సర్వేశ్వరుండు పురికొల్పి పూర్ణపురుషాయుష్జీవితునిం గావించి మనుష్యధర్మాచరణమునం జరితార్థునింగాం జేయునుగాక యని కేవలము భక్తిచోదితుండనై సర్వేశ్వరునిం బ్రార్థించుచున్నాండను.

వనపర్తి. మా - రామకృష్ణకవి.

ఏప్రెల్ ౧౯౧౦

విషయసూచిక.

పీఠిక.	పుట.
అసద్రాజపద్ధతి	౩
మంత్రిపద్ధతి	౪
అధికారిపద్ధతి	౫
నియోగిపద్ధతి	౬
కార్యవిచారిపద్ధతి	౬
ఉపాయపద్ధతి	౮
రాజ్యరక్షాక్రమము	౮
అరాజకపద్ధతి	౧౦
దుష్టసేవకపద్ధతి	౧౨
దుష్టరాజసేవనము	౧౨
దానశీలతాపద్ధతి	౧౫
లోకనీతిపద్ధతి	౧౫
అధికపాఠములు	౨౫
పాఠభేదములు	౩౦
పోలికపద్యములు.	
భోజరాజవిభూషణము	౩౫
ముద్రామాత్యము	౩౭
నీతిసారము	౩౮
ప్రాచీనకామందకము	౪౦
ప్రాచీనపంచతంత్రి	౪౦
పురుషార్థసారము	౪౩
లఘుటీక	౪౭
అశుద్ధసూచిక	౫౧



శ్రీరస్తు.

శుభమస్తు.



నీతిశాస్త్రముక్తావళి.

సీ. రాజనీతియునస్ద్రాజలక్షణమునుమంత్రిమార్గంబుదుర్మంత్రివిధము
నధికారవిధియుఁగార్యవిచారముసుపాయగతియునురాజ్యరక్షక్ర
మ్మిలనరాజకవృత్తి హితసేవకస్థితి దుస్సేనక్రియ దుష్టరాజ[మంబు
సేవాబలముఁదానశీలతామహిమవివేకసంగతియును లోకనీతి
పద్ధతులు చేసి భువి నతిప్రజ్ఞ వెలయ
బద్దెనీతియుఁగోమటిపద్దుచునోళ్ళ
కతన దబ్బరపాఠంబు గదియఁ గవులు
తప్పు లెడలింప నెంతయునొప్పుభువిని.

శ్రీవిభుఁడ గర్వితారి
క్ష్మావరదళనోపలబ్ధజయలక్ష్మీసం
భావితుఁడ సుమతిశతకముఁ
గావించినప్రోడఁ గావ్యకమలాసనుఁడన్. ॥౧॥

క. రాజవరమకుటమణిగణ
పూజితపదయుగుఁడ హేమభూభృద్ధైర్య
భ్రాజితుఁడ బద్దెనాఖ్యుఁడ
రాజోచితనీతు లొప్పఁ రచియింతుఁదగన్. ॥౨॥

. న్యాయము ప్రజ పెక్కువసను
బాయము ప్రజలిమ్మ సెర సుపాయం బగుటన్

న్యాయమె [illegible]భండారము నర
నాయకులకు నంద్రు కీర్తినారాయణుఁడా. ౩

క. ప్రజఁ దల్లి పెంచుతెఱఁగునఁ 
బ్రజలన్ బతి పెంచఁ బెరిగి పడపడి తల్లిన్
ప్రజ వోవు నందియము పతిఁ
బ్రజప్రోవ పది నిక్కువంబు బద్దనరేంద్రా.  ౪

క. ధాత్రీకుటుంబకత్వజ
గత్త్రాణనిసర్గమతులు గావున శుద్ధ
క్షత్రియు లుండఁగ నొరుల న
పాత్రుల నమ్ముదురె బుధులు బద్దనరేంద్రా. ౫

క. పత్ని ధరిత్రియె పురుషుల
రత్నము లెప్పుడు పురంధ్రిరత్నములు శిలా
రత్నములు నవనిపతులకుఁ
బత్నులె రత్నములె దలఁప బద్దనరేంద్రా. ౬

క. స్ఫురితరుచిరత్నచామీ
కరరచనలు కారణములు గా వొప్పునకున్
బరివారమె మైలక్ష్మియ
నరపతులకు నంద్రు కీర్తినారాయణుఁడా. ౭

క. మేదిని కనురాగము సం
పాదించి కృతార్థుఁ డైనపతికిని విషయా
స్వాదనము భూషణ మగు నప
వాదము పెఱపతి కుదాత్తవైరోచనుఁడా. ౮

క. గుప్తజననిగ్రహంబును

శిష్టప్రతిపాలనంబుం జేసినపతికిన్
దృష్టముగా నగు సుగతి య
దృష్టము గావింప నొందు దీక్షితు లేలా. ॥౯॥

క. భూపగుణ కలిగి చెలువంద
నోపుట కరుణించి మనుపనోపుట జనుఁడై
కోపప్రసాదగుణములు
నూపని పతి పతియె నన్న చోదన రేంద్రా. ॥౧౦॥

క. బలవర్గము సామంతుల
బలమున కగ్గలము గలనృపాలుర కొప్పన్
బలిమి పెఱనృపతి కాజ్ఞా
బలసంపద కెంతపవ్వ బద్దన రేంద్రా. ॥౧౧॥

క. స్వాయత్తుం డుత్తముండు ప
రాయత్తుం డైనభూతలాధిపుఁ డంటెన్
స్వాయత్తుకంటె మే లుభ
యాయత్తుం డండ్రు దశదిశాభరణాంకా. ॥౧౨॥

క. అనుజులు దనుజులు గురుజను
లనుఁగులు బంధులుఁ బ్రధానులని సిరి పాత్తి
జను గాని యాజ్ఞ పాత్తుఁ త్రి
జన దధిపతికి న్నరేంద్రచతురాననుఁడా. ॥౧౩॥

అసద్రాజపద్ధతి.

చ. అలుక ప్రతాప మీగి యల వాలము బుద్ధి పరాపవాదముల్
పలుకుట ప్రొద్దుపోక ప్రజబాధ దలంపమి పేర్మి ప్రల్లదం
బలవు వికార మొప్పు వినయంబు మహత్త్వముచేటు బొంకు వా

గ్బలము జఘన్యు లైననరపాలురకుం బరపక్షభైరవా. ॥౧౪॥

క. పరదోషకథ వినోదము
పరపీడోత్పాదనంబు బలిమి పరస్త్రీ
హరణమె సుఖముగ మనుపతి
పరమోత్పాతంబు ప్రజకు బద్దనరేంద్రా. ॥౧౫॥

క. దోషము లేని యలిగెడు
రోషాయత్తునకు నెవ్వరును వెఱతురు ని
ర్దోషక్రోధికిఁ బాముని
కీషద్భేదంబు గలదె యేమిట నెన్నన్. ॥౧౬॥

మంత్రిపద్ధతి.

క. ఆప్తు నవివేకి నొల్ల ర
నాప్తుని విద్వాంసు నొల్ల రార్యులు మంత్ర
వ్యాప్తికి మంత్రి వివేకియు
నాప్తుఁడుఁ గావలయు దశదిశాభరణాంకా. ॥౧౭॥

క. పదను దొరకొనుడుఁ జెచ్చెర
వదలక వెదవెట్టుహాలికవర్గమురీతిన్
హాదను దొరకొనుడుఁ గార్యము
వదలక తా నిర్వహింపవలయున్ బతికిన్. ॥౧౮॥

చ. వెడమతిరై యుదారగుణవీరగుణంబులు బీజమాత్రమే
ర్పడినను నీగి నాటు కలపండగు దానగుణంబు లోభికిన్
బొడువఁగ నోడుబీతునకుఁ బోటును నేర్పడఁ జెప్పుచుండఁగాఁ
దొడరినమంత్రి తానె పగతుం డగు సన్నుతగంధవారణా. ॥౧౯॥

దుర్మంత్రిపద్ధతి

క. ఘూనుగఁ బోరచి నుపశచు
హీనుం జెలి చేసి మంత్ర మెఱిఁగించుట య
జ్ఞానము పతి గరదునకును
శానస మిచ్చినవిషంబు బద్దినరేంద్రా. ॥౨౦॥

క. రోసి తనవలన జెంగము
గాసిల్లిన వానిఁ బట్టఁగా వగసవ తా
సానన్నవర్తిఁ జేయుట
దోసము పతి కల్మము నయవిదులు బద్ధన్నపా. ॥౨౧॥

క. స్థిరమతి సేఃస్థితిఁ జను
పురుషుని నమ్మునది పెక్కుబుద్ధులమై నూ
సరి వెల్లి పొడలు చూపిను
నరుపౌరుపునఁ బోక యేల నయతత్వనిధీ. ॥౨౨॥

క. ఆప్తు లెఱింగిన నాప్తుల
యాప్తు లెఱుంగుదురు తత్తదాప్తశ్రవణ
ప్రాప్త మగుచుండుఁ గావున
నాప్తపరంపర లమంత్ర మపనిం బతికిన్ ॥౨౩॥

అధికారపద్ధతి.

క. తన కన్నఁ దుండియును ద
క్కనిభృత్యులఁ బెనుప మనుపఁగాఁ జనదు ప్రయో
జనమునకుఁ దగినవెల యి
చ్చునది నరేశ్వరుఁడు నన్నచోడనరేంద్రా. ॥౨౪॥

క. సకలవ్యసనికిఁ జట్టము

నకు మంత్రికి నిష్టభృత్యునకు నజ్ఞకు నో
జ్ఞకుఁ బోటుగాని కర్థా
ధికార మీఁజనదు నయగతిని బద్దెనృపా. ॥౬౫॥

క. మతిజనులకుఁ బరిజనులకు
నతతము ప్రెగ్గడను జూపఁ జనదు ధరిత్రీ
పతి ప్రెగ్గడయై ప్రెగ్గడఁ
బ్రతిహస్తునిఁ జేయవలయు బద్దెనరేంద్రా. ॥౬౬॥

క. జనపతి తనప్రజభారము
తనముఖమున నడపికొనక తక్కినఁ బొలియుణ్
జెనుపిచ్చుసారితోడనె
చనువారు ప్రజల్ నరేంద్రచతురాననుఁడా. ॥౬౭॥

నియోగపద్ధతి.

క. తాను దయఁ బెద్ద మనిచిన
మానిసి పతిఁ దగినయెడల మన్నింపమి య
జ్ఞానము తనమనుపు గజ
స్నానమువలె నండ్రు కీర్తినారాయణుఁడా. ॥౬౮॥

క. మనుపు కొలఁదైన జీతము
దనియఁగ నిచ్చునది యెంత దయగల్గిన నే
రనివాని సెలవతనమునకుఁ
జొనుపుట దుర్నయము నన్నచోడనరేంద్రా. ॥౬౯॥

కార్యవిచారపద్ధతి.

క. ఇది దేశం బిది కాలం
బిది యాయం బిది ప్రయంబు నిదియ సుహృత్సం

పరశక్తి యును విచారము
వదలక మతి పతి సుదార వైరోచనుఁడా. ॥౩౦॥

క. పరశక్తియు నిజశక్తియుఁ
బరికింపక దొడరుటెల్ల భంగమునకుఁ బ
ట్టౌరులందుఁ దిన్న నెఱుఁగుట
పరమజ్ఞానంబు దలఁప బద్దనరేంద్రా. ॥౩౧॥

క. పతి యిష్మైకాని భృత్యు
ప్రతికిఁ దనయిష్ట చనదు పరుసని కార్య
స్థితి యిష్మైకాని భూతల
పతికిం దనయిష్ట చనదు బద్దనరేంద్రా. ॥౩౨॥

క. ఆద్యానస్థన పరులకు
ఛేద్యులఁ జేయునది తడవు సేయుటయు నశ
చ్ఛేద్యము మదిరి కుఠార
చ్ఛేద్యం బగు నండ్రు రాజసిద్ధాంతవిదుల్ ॥౩౩॥

క. నక్రుల బతి యన్యోపా
య క్రియలం జక్కఁ జేయునది దానను ని
ర్వక్రంబు గామి యుడిది దహ
న క్రియ యుద్ధంబు కీర్తినారాయణుఁడా. ॥౩౪॥

క. సాధింపఁ గడిఁదిశత్రుల
సాధించిన బలిమి నృపనిజక్షితి జనులన్
బాధించుకంటకులఁ బతి
శోధింపని నాఁడు చన్న చొప్పన రేండ్రా. ॥౩౫॥

ఉపాయషష్ఠి.

ఉ. వారని యల్కఁ జేసి కడవం బలవంతుఁడు నిగ్రహించినన్
దూరము వోవుటొండె వినతుండయి వానిన చొచ్చుటొండెఁగా
కీరసమెత్తి కోల్మతివిహీనత నేనుగుతోడ లావునం
బోరగు నెన్నుచందమది బుద్ధియె రాజమనోజభూభుజా. ॥౩౬॥

ఉ. చాలనికృష్టుతోఁ దొడరి సఖ్యము గోల్పడి మాన మిద్దఱున్
దూలుదు రట్లుగా నధికుతోడివిరోధము గన్నచుం బురుల్
మాలుటగాని బుద్ధిగలమానిసికిన్ దనయోలిఁగాని దు
శ్శీలునవజ్ఞసేసి వెలి సేయఁదగుం బరపక్షభైరవా. ॥౩౭॥

క. అలుగుముఁ జెఱుపఁగ నయ్యెడు
కాలఁది విచారింప కెత్తికొని మొదలదఁదా
నలుగుటయె తనకు నలిగిన
యలుకవిధం బంద్రు దశవిశాఖగణాంకా. ॥౩౮॥

క. చనవున ఘనమున మదమున
జనపతి తమ్ములను దాఁపుజనులను గడపన్
మని పెదుస్పృహ సాధనుఁడు
తనసంతతిలతకు శాసె దాత్రము జగతిన్. ॥౩౯॥

రాజ్యరక్షాక్రమము.

క. కూర్మిఁ దగ విడువ నొంపఁగ
నేరదు సౌమ్యునకుఁ గాన నృపతియుఁ బ్రజ సా
ధారణరూపంబున నయ
పారగుఁడై యేలవలయు బద్దనరేంద్రా. ॥౪౦॥

చ. నయమునఁగాని భూమిప్రజ నమ్మరు నమ్మకఁగాని యర్థసం

చయమును తంత్రసమృద్ధియును జాలను చాలినఁగాని శత్రులన్
బయి చని యోర్వరాదు ప్రతిపక్షి మడంగినఁగాని భూమి య
క్షయముగ నేలరా దనిరి కావ్యచతుర్ముఖ బద్దెభూపతీ. ॥౪౧॥

క. నమ్మి ప్రజ మూఁగు బొంకమి
నమ్మికకును మొదలు గాఁగ నరపతి తనప
ల్కెమ్మెయిఁ దప్పక లోకము
నమ్మింపఁగవలయుఁ గీర్తినారాయణుఁడా. ॥౪౨॥

క. తన్ను జన మెల్ల నమ్మఁగ
మన్నదియే మనువ యీఁగి మగటిమి నెఱుకన్
మన్నించి జనులు నమ్మఁగ
మన్నది దాఁ బతికి నీతిమతి బద్దెనృపా. ॥౪౩॥

క. రాజుల నతిక్రమింపఁగ
భూజనులకు భయము పొడిఁ బొరయక యున్నన్
రాజులు వెలితురు గావున
రాజులకుం బాడి రాజ రాజమనోజా. ॥౪౪॥

చ. గనులు కృషిప్రపంచ మరి గప్పము సుంకము గోపులంబు సం
దనవనముల్ జలస్థలపథస్థవణిక్క్రియదుర్గరక్షణం
బనఁ గలయన్నిమార్గముల నర్థము రోయక కేవలంబ కాఁ
పున బొలియించురాజు సిరిఁ బొందునె రాజమనోజభూమిపా ॥౪౫॥

క. పరికింప నీతిమార్గము
నరపతులకు నిదియె బహువిధద్రవ్యమునన్
దొరకొనియెడుబాధంబులు

పరిహారణీయంబు లాఁడు బద్ధనరేంద్రా ॥౪౬॥

చ. నననినవారిఁ బ్రశస్తమునన్ వృతిఁ బొందినవారిష్వారి నా
పాపముఁ నీరులన్ బనులయందుఁ బ్రగల్భుల వేఱులేని బాం
ధవ్రుల నయజ్ఞులన్ బుధులఁ దప్పని కాఁపుల భక్తియుక్తులన్
ధృతిమముగఁ బోవలేని నృపతుల్ కుపతుల్ పరపక్షభైరవా. ॥౪౭॥

అరాజకపద్ధతి.

క. పతిగంటె నబల వసుమతి
పతి పతి లేకున్నఁ జెడుచు సత్యము ధాత్రీ
పతి లేనినాఁడు సద్య
చ్చ్యుతి వసుమతి గాంచు సన్నచోడనరేంద్రా. ॥౪౮॥

ఉ. మండలనాథునాజ్ఞకు సమస్తజనంబులు భీతినొంది పాడిమై
నుండక పేరు దప్పి బలియుం డబలున్ దన నీక పెద్దమీన్
కొండికమీను ద్రావుక్రియ గొప్పవనఁ జంపుచు నుండు ప్రేక మ
ష్టుండల మేలియూడ మతిమంతులకున్ పరపక్షభైరవా. ॥౪౯॥

క. మండలము చెడినఁ బతి చెడు
మండలమును బతియుఁ జెడ్డమాత్రమె చెడు న
ఖండలముఁ బతియుఁ గావడి
కుండలక్రియ నుండవలయుఁ గొమరుగభీమా. ॥౫౦॥

క. నాయకవిరహితములై బహు
నాయకముఖ్యంబు బాలనాయకమును స్త్రీ
నాయకమైనం జెడు నర
నాయకరాజ్యంబు కీర్తినారాయణుఁడా. ॥౫౧॥

క. నరపతులలక్ష్మి విద్యా
పరిణయచతురులను విరక్తులను సేవా
పరిణతులఁ బాత్రతయఁ
బరుల నగోద్ధర ముదారవైరోచనుఁడా. ॥౫౨॥

ఉ. అప్పగనాప్తుఁడయ్యును వియయ్యుమహాహితుఁడయ్యుఁ బంచినన్
జెప్పిన గ్రుచ్చిగాక పని సేయఁగ నోపియు విద్యఁగల్గియున్
మెప్పుగ నర్థ మిచ్చియును మిక్కిలివీరము గల్గియుం భటుం
డిప్పు రయంబుగాఁడేని పతి కేటికి నగున్ బరపక్షభైరవా. ॥౫౩॥

క. పతి కలిగి తాను పాలియున్
బతి నలిగించుటయుఁ దాను భంగము నొందున్
బతిహితమె కాని భటునకుఁ
బతితో నాగ్రహము చనదు బద్ధనరేంద్రా. ॥౫౪॥

క. నృపదారనిరీక్షణమును
నృపదాసీసంగమంబు నృపనయవిద్యా
నిపుణు లొడంబడ రెన్నఁడు
నపథ్యములు గాన దశదిశాభరణాంకా. ॥౫౫॥

క. నరపతి తనప్రస్తావమునఁ గ్రీడన
పరిభవమున దక్క నొందుపట్టుల నెల్లన్
బురుషులను నాత్మరక్షా
కరణము సైరణ యటండ్రు ఘననీతివిమలా. ॥౫౬॥

చ. వినువక కొల్వఁగాఁ దగు వివేకి వివేకినరేశ్వరుండు చూ
ప్పఁడఁ దగఁడేని మెల్లనఁ బాయక కొల్వఁదగున్ వివేకి నాఁ

బవఁ బంట తాను మల్లకుని భంగియు లేఁటుయిట్లు రెంటికిన్
నడిమి నరేంద్రుకొల్వు గ్రహణంబు బృహస్పతియంతవారికిన్ ॥౫౭॥

దుష్టసేవకపద్ధతి.

ఉ. జీతము లూఁదికొంచ్రు పతిచిత్తము గూడఁగఁ బోరు పోరలన్
భూతలనాథునిం విడిచి పోదురు పోవకయుండిరేనియున్
వేతురు విగ్రహావ్యసనవృత్తి భయస్థులు గారు గాన సం
ఘాతమనస్కులై మనుమఁగల్ ప్రతిపక్షులు గాక భృత్యులే. ॥౫౮॥

ఉ. చెంది యుపాయ మెవ్వరికిఁ జేయఁగ నోపనిదుష్టవర్గమున్
బొందఁగ నేమి నేర్పగుట భూమిపు లిద్ధము లిట్లిఁగియున్
మందవిచారులై నిమిషమాత్ర నపాయము చేయుదోషులన్
బొందఁగ నిచ్చు టెవ్వరికి బుద్ధియె రాజమనోజభూభుజా. ॥౫౯॥

క. ఉలు వాని కొల్వునుండియు
నులు వని తా నాశ్రయించి యుండియుఁ బతిఁ బ
ల్కలుఁ బలుకులేని వారల
కొలగామికి మేర యెద్ది కొమరుర భీమా. ॥౬౦॥

క. భేదమున శత్రుజనసం
వాద మనుష్ఠించె నేని వన్యుండు శిర
శ్ఛేదము సేసిన వృత్తి
చ్ఛేదంబున కర్హుఁ డండ్రు సేవకు నార్యుల్. ॥౬౧॥

దుష్టరాజసేవనము

క. కోపప్రసాదములలోఁ
గోపమె మాపుచుఁ బ్రసాదగుణ మెయ్యెడలన

జూపనినరపతిఁ గొల్చిన
పాపమునకు మేర యెద్ది బద్దెనరేంద్రా. ॥౬౨॥

ఉ. జీవితమీఁదు ము న్నడవఁజేసినవృత్తి క్రమక్రమంబునం
బోవఁగఁజూమఁ దేజమునఁ బుట్టినలాభము దప్ప సేయు న
న్యావము బొంకుగా వగచుఁ బాయక నేరము రోయుఁ గావునన్
సేవకులన్ విరక్తనృపసేవ విపజ్జలరాశి ముంపదే. ॥౬౩॥

క. గమనరిలోభులతియ్యని
మోదువుల విస్తరము విని జనుల్ మతి చెడి చే
డ్పాటి యుండు టొండుపట్టుల
పడుపునకును విఘ్నమండు బద్దెనరేంద్రా ॥౬౪॥

క. నరనాథుకరుణ భృత్యులు
సిరిచలన నెఱింగికొనక సిరివెలిగాఁ గ
న్నరసాయనములు వల్కెడు
ధరణీపతికొల్వు విడువఁదగినది కాదే. ॥౬౫॥

క. వెనులేనినాఁడు నవసిన
జనులం గలయట్టిపేళ జనపతి బోరనం
మనుచూడ్కి యీని పతికిని
బనిసేయఁగ భటుఁడు పేల బద్దెనరేంద్రా ॥౬౬॥

క. పనివిననిఁ గొలువ వలయును
పనివినఁడేఁ దనకుఁదానె పనివినవలయున్
పనివినని నృపతి గొలిచినఁ
బని చెడు మనుజాధముండు బద్దెనరేంద్రా ॥౬౭॥

క. దొర నవమానలయు నొందెను
సిరి నవయఁగవలయు నృపతిచే భృత్యునకున్
దొరతనము సిరియు వెలిగా
నరపతి తనయొలుకు ముద్దె నయతత్త్వనిధీ. ॥౬౮॥

చ. అతిహితవృత్తి నైహికసుఖార్థము గొల్చెద రెల్లవారు భూ
పతుల పరత్రకే ఫలము భక్తిపురస్సర మిష్టమైనది
వతమును గొల్చినన్ మఱుభవంబునఁ బుట్టమి సంభవించు నా
శ్రితజనసేవ కల్పకుజసేవయు నన్ననగంధవారణా. ॥౬౯॥

క. కైలాసము చేసియు నవసియు
గొలిచినబుణ మెట్ల యీని కువలయపతి య
క్కాలు వేల యుత్తరోత్తర
ఫలసారమె రాజసేవ బట్టనరెండొ. ॥౭౦॥

క, నేరము చేసిన నలుగక
నేరఁయుండెడువిరక్తనృపతిం గడవన్
దూరస్థులు గాకుండెడు
వారలు దుష్కృతు లుదారవైరోచనుఁడా. ॥౭౧॥

క. అనవస్థితుఁ డవిచారుం
డనునభూపతికి నాప్తుఁడై కట్టనుఁగై
మనఁ జేతవిభునిప్రజగా
ననుచరుఁ డట పోవు దశదిశాభరణాంకా. ॥౭౨॥

క. ఆశ్రయించియుం డగుపతి
యాశ్రయ మాశ్రయము జనుల కశ్రమము నియో

గాశ్రయము దలంచి చూడ ని
రాశ్రయ్య మెట్టిట్టు దశదిశాభరణాంకా. ||౨౩||

దానశీలతాపద్ధతి.

ఉ. దానగుణంబు యెన్నఁగఁ బ్రధానగుణంబు బది మున్ను గల్గినన్
గాని విశేషమై పురుషకారము నిల్వదు లోభి నాఁగఁ జ
న్నేని యశంబు సత్త్వము సహిష్ణుతయున్ విభవంబు విద్యయున్
మానము ధీరమున్ స్పృహయు మానిసికిం బరిపక్షభైరవా. ||౨౪||

ఉ. శ్రీయగుఁ జిల్లఁ జొప్పడఁగఁ జేకుఱు నర్థము లీయఁ జొచ్చినన్
పాయము పెంచి లచ్చికి నుపాయము గల్గునో లేదో యుం దది
పాయము పుట్టి లోభిగుణభావముఁ జేకొనె నేని వానిశ్రీ
వాయును కాఁగ నమ్ముసది భావన సన్నుతగంధవారణా. ||౨౫||

ఉ. ఎత్తినకాల కాని సిరి కెన్నఁడు నిల్చినకాల నిల్వఁగాఁ
జిత్తము లేదు కాన సిరిపొందినవాడ పరోపకారమున్
హత్తి కడంగి సేయుఁ డెవరైనఁ బదంపడి పేఁడుకొంత మన్
చిత్తమె కాని యుత్తమను చిత్తము పుట్టునె యట్టివారికిన్ ||౨౬||

లోభనీతిపద్ధతిన్

క. బలిమికిఁ బాడి తపంబున
కలిమికి సిరి కోర్పు విద్య కభిమానము వా
గ్బలమునకు బొంకు పోరయుని
కులమున కాహారి మొదల్పఁ గొడుకొక్కఁడిరా ||౨౭||

క. కల మానాదులఁ బలుప్రయు
గలిమి కరిరంటై తెలుపుఁ గలశ్యాలతున్

పలుకులనె తెలుపుఁ గోకిల
కోలఁదుల గూడుములు తెలుపుఁ గోమదురభీమా ॥౨౮॥

క. హీనునకు బలిమియుఁ బరా
ధీనునకు సుఖంబు దుర్మతికి రిపుజయ మ
జ్ఞానికిఁ బరత్ర యరిగిన
వానికి స్త్రైరణ యనుభవము బద్దినృపా. ॥౨౯॥

ఉ. చేతులు వత్సరూపముగఁ జేకొని చేఁపి యభీష్టవస్తుసం
ఘాతము లెప్పుడున్ గురియు కామధుఘాత్వగుణప్రసిద్ధి ధా
త్రీతలధేను వుండఁ దమి దీఱమి నన్యుల నాశ్రయించి తృ
ష్ణాతురు లైనఁ జొప్పడునె యర్థము రాజమనోజభూభుజా ॥౩౦॥

క. వారలేనివానివిద్యయు
దాగ్రుమహిమయును మూర్ఖశిష్యుని బాడిం
బోరయనినరపతిరాజ్యము
పరికింప నిరర్థకంబు బద్దనరేంద్రా. ॥౩౧॥

క. జూదము సహస్రహావాసము
వాదము కరిసనము పొత్తు వర్ధికిఁ దొడరన్
గా దిది తమలో వివసో
త్పాదనకారణము లగుట బద్దనరేంద్రా. ॥౩౨॥

క. తలకొడవై యుండటుఁ జు
ట్టాలు దోఁతురు లక్ష్మి పొందుటయుఁ బొయుసుఁ దోఁ
బలుపరు గావున లక్ష్మి

లలనయు చుట్టంబు మనుజులకు బద్ధన్నపా. ॥౫౩॥

క. చేరంబడి చెలులు చుట్టాలఁ
గోరి యభీష్టంబు పంచి కుడువనిసిరి ని
స్సారము నిర్ధనంబు వి
చారింప నపారవిభవసంపన్నులకున్. ॥౫౪॥

క. ఎంతను గార్యవిచారము
డెందము గలవాఁడె తీర్చు దెప్పరి మైనన్
పొందించు నతఁడు గావునఁ
బందకు మతి పుట్టదండ్రు బద్దన రేంద్రా. ॥౫౫॥

క. ఎంతెమతిమంతులకు స్మృతి
మంతుల కింతులకటాక్షమార్గణసంగం
బంతఃకరణము దూఱని
యంతికె ధైర్యంబు దశదిశాభరణాంకా. ॥౫౬॥

క. కర ముచితజ్ఞులు జాగులు
వారు లాంతిమెను నెల్ల వారియు చిత్క్షశతయుక్
బురు లొప్పఁ దమ్ముఁ దొడరిన
నరిది యనుష్ఠింప దశదిశాభరణాంకా. ॥౫౭॥

క. స్నేహాలతలు సద్గుణసం
దోహజలంబుననె పెరుగు దుర్గుణయుక్త
స్నేహితులవలన మాత్ర
స్నేహముఁ జెడునండ్రు రాజనీతివిదుల్ ॥౫౮॥

క. ఆలుసేయ పగ సౌజన్యపు

చెలి యాసయు కష్ట మొప్పె నైగ్గము విద్యా
బలము గురుత్వము రాజ్యము
ఫల మాజ్ఞయు యుండు) బుధులు బద్దన రేండా) ॥౬౯॥

క. కూ)రాహు లెగనీ కలచిన
వారిధియే మేర దప్పి వచ్చినఁ బలి దాఁ
గూ)రుం డైనను ప్రజ సం
హారము గాకున్న దశదిశాభరణాంకా ॥౭౦॥

క. ఆయంబు వ్రయము నొడిచిన
శ్రీ యగు సమ మైన దళము చెడకుండు వ్రయం
బాయమున కధిక మైనను
పాయదు పేదఱిమి సార్వభౌముని కైనన్ ॥౭౧॥

క. దళమునకుఁ దగనిభోగము
వలసినయవి మేర దప్పి వచ్చిన చేతం
గలవురులు మేనివురులును
బొలియుం బురుషులకు నందు) భూపదిలీపా. ॥౭౨॥

క. పరిభవము దొడరు నెడలను
సురతమునందక్క నెల్లచోఁ బురుషున కా
భరణము సైరణ సతి కా
భరణము లజ్జాగుణంబు బద్దన రేండా) ॥౭౩॥

క. చెడినట్ల యుండి మనుదురు
చెడనితెరంగునని యుండి చెడుదురు మనుజుల్
చెడితి మని వగవఁ జెడ మని
కడువీఁగఁగఁ జను నె యొఱుకగలవారలకున్ ॥౭౪॥

క. ఎట్టిది పురుషపురాకృత
మట్టిద మతి సంభవించు నట్టిర వెలుగుల్
జుట్టలు నగుదురు కర్ణం
బట్టిన వసి ల్లుం గనఁక లట్టివ పుట్టుక్ ॥౯౫॥

చ. పిసినియు కష్టుఁ డాజిముఖభీతుఁడ బూతు కృతఘ్నువృత్తికిక్
వినుపనివాఁడ మాలఁ డవివేకియు చీకు శఠుండ పాపర మూర్ఖుడు
వ్యసనియు కాతరుం డనృతవాదియు కల్లరి మూర్ఖు చిచ్చు ఘాం
ధనుఁడ మృగంబు కొండియఁడె దాయ దరిద్రుఁడ వేమ రెయ్యెషక్ ॥

క. వలనుగలవా రసాధ్యుల
కలుగ రపథ్యముల చవుల నాఁగరు లోభిం
గొలువరు విరక్తవనితం
గలువరు దుర్జనులగోష్ఠిఁ గలయరు ప్రీతిక్ ॥౯౭॥

క. సందియములేమి వ్రాలకు
నందము పురుషానుకూలి యగుట కులస్త్రీ
కందము మగవారికి నల
వందము మర్యాద పతికి నందం బెందుక్ ॥౯౮॥

చ. కులము కుపుత్రుచేఁ జెలిమి కూర్పమిచేఁ దనయుండు ముద్దుచేఁ
బలు కనృతంబుచే నడత పానముచే మునిసంగమంబు చే
వలను ప్రతిజ్ఞచే దొర వివాదముచేఁ దనయొప్ప లేమిచేఁ
గలిమి మదంబుచే మతి వికారముచేఁ జెడు బద్దిభూపతీ ॥౯౯॥

క. కడఁగి యగోచరవస్తువు
పడయుదు నని యెంతయూన వడఁదొడఁగ జనుం

జెపపనివేసన పడఁ జే
ద్వ్యము చేలయునాఁగ నిడుమ పడుఁ గడుఁ జెపగన్ ॥౧౦౦॥

చ. అమరఁగ విద్య గల్గినమహాత్మున కెద్దన వోయినన్ స్వదే
శమ కడవన్ సమున్నత కళా ధ్యమ రుద్ధి కడంగి చేసినన్
సమాధురవాణి రైనగుణశాలిఁ నియ్యూర యెవ్వరున్ బటు
త్వము గలవానికిం గొలువు తద్ద కుఱంగట బద్ధభూపతీ. ॥౧౦౧॥

క. అనుటయుఁ గామియు విధివశ
మగు టెఱుఁగక తనవశంబె యని డెంపములోఁ
పగచెందుమూఢుఁ గనుంగొని
నగఁడె విధాత్రుండు శ్రీనారాయణుఁడా. ॥౧౦౨॥

క. కానియది కాద యయ్యెడు
దాని నవశ్యంబు నన్యథాభావ మిఁకన్
గానేర దింతయెఱుఁగని
మానిసి చింతాసముద్రమగ్నుఁడు కాఁడే. ॥౧౦౩॥

ఉ. మానినవాఁడ మాల యభిమానిమె వేరువు దానధర్మముం
జేసినవాఁడ వేల్పు కృషిసేయనివాఁడ దరిద్రుఁ డాత్ములన్
చాసినవాఁడ వేల యెఱుఁగఁ బల్కనివాఁడ ప్రపంచము రాజులన్.
డాసిన వాఁడ ధీరుఁడు ధృఢం బది సన్ననగంధవారణా. ॥౧౦౪॥

ఉ. వాన సమస్తపక్షుల నవశ్యము ప్రాణము ప్రాణ మైనయ
ట్లానయఁ బల్కుటుం గుఱియవచ్చినఁ జట్టుదు రెల్లవారలున్
హీనమనస్కులై యొరులయొద్దకుఁ బల్కుటఁ బోవు కేనియుం
మానిసి కట్టివచ్చు నవమానము మానము మానభంగముల్. ॥౧౦౫॥

ఉ. సిరిగలనాడె మేనఁ దనజీవము గల్గిననాడె కాలముల్
దిరుగనినాడె తేజ మెసఁగ బ్రవ్వనినాడె యనేకదుస్థితుల్
పొరయనినాడె మానవులు బుద్ధి దలంచి పరోపకారముల్
దిరముగఁ జేయు టొప్పు నది తీరినఁ జేయ విధాతశక్యమే. ॥౧౦౬॥

క. అజ్ఞానమాధువకు స
ర్వజ్ఞునకుం దక్క దుఃఖవా~~...~~ సనయ
ల్పజ్ఞునకుఁ బాయ దని త
త్త్వజ్ఞు ం చెప్పుదు రు గారవైరోచను.డా ॥౧౦౭॥

క. తీర్థప్రధానని ఃభో
గార్థం బార్జించునర్థ మర్థము ధరన
త్యర్థఘనలోభి వడసిన
యర్థ మనర్థంబుష్టదశదిశాధరణాంకా ॥౧౦౮॥

క. ఒనరఁ బురాకృతకర్మకు
ననురూపము చిత్తవృత్తి యగుట సుకర్మం
బున నూదిపిఁజేఁదిత్రాడై
చను మతి తనవశము గాదు సర్వజ్ఞనిధీ ॥౧౦౯॥

క. ఆపదఁ దూలినఁ బగతుర
చేపడినను జాలలేమిఁ జెందినచోటన్
భూపతి కోపించినచోఁ
బ్రాపు పనునాతండు ఘనుఁడు ఒక్కడిసరేంద్రా ॥౧౧౦॥

క. ఆపద్వినీతు లగుదురు
కాపురుషులు పరమపురుషకారణకసుణుల్

శ్రీపాటింప వినీతులు
నాపన్నశరం బెఱ దశదిశాభరణాంకా ॥౧౧౧॥

క. నయ మన్నఁ బాలు ద్రావరు
భయ మన్న నమేధ్యమైన భక్షింతురు నా
నయము భయంబులలోపల
భయమే నయ మంద్రు బుధులు బద్దెనరేంద్రా ॥౧౧౨॥

క. గృహ మొప్ప గృహిణిచేతను
గృహమును గృహిణియును నొప్పుఁ గొడుకులచేతం
గృహమును గృహిణియుఁ గొడుకులు
బహుసంపద నొప్పుచుంద్రు బద్దెనరేంద్రా ॥౧౧౩॥

ఉ. సున్నము లేనివీడెమును జూడఁగ రంజన లేని వేశ్యయున్
వెన్నెల లేనిరాత్రియును వేదము శాస్త్రము లేనివిప్రుఁడుం
జన్నులు లేనియావనము శాంతము లేనితపోవిశేషమున్
మన్నన లేనికొల్వు మఱి మానఁగ నొప్పదు బద్దభూపతీ ॥౧౧౪॥

చ. ధరణిపుఁ డాజ్ఞచే శుభము దైవముచేతఁ దపంబు శాంతిచే
సురతము ప్రౌఢిచేఁ బలుకు సూనృతముచేఁ గుల మాత్మవేదిచేఁ
బురుషుపకారిచేఁ గవిత పూజ్యతచే సతి భర్తృభక్తిచేఁ
బురుషుఁడు తాల్మిచే మహిమ పుణ్యముచే వెలయున్ యశోనిధీ

చ. పలువురితోడివిగ్రహము బాంధవవర్గముతోడిగర్వమున్
కులసతితోడిరాఁపుడును గ్రూరునితోడిసఖిత్వమున్ మహా
బలయుతుతోడిపోరుఁ బరభామలతోడిరహస్యభాషలున్
దలఁపఁగ హానికార్యము లుదారగుణాకర బద్దభూపతీ ॥౧౧౫॥

చ. ధరణికి తల్లి తల్ గనినతల్లియు వేల్పు గుణంబ మేని కా
భరణము బుద్ధి రూపు కులభామయు సంపద బొంత వేధ సో
దరుఁ డిలఁ బ్రాపు చంపమియు ధర్మువు క్రోధము పాతకంబు మ
త్సరము వినాశహేతువు విచారమె సారము బద్దభూపతీ ॥౧౧౭॥

చ. అలుమలు లేక చేడియెడ నక్కట కయ్యమునట్టిచుట్టముల్
దలఁ దమకించు భర్త కుపతాపము సేయక పొందుకోమలిన్
నెలయఁగ లేమిఁ జూచి కడు నెయ్యముతో మతిఁ బ్రోచు సూపతిన్
మఱితురె యెన్నిజన్మముల మానగుణోన్నత బద్దభూపతీ. ॥౧౧౮॥

ఉ. పేరుపుకంటె విద్య మఱి నీతివిలాసముకంటె బుద్ధి యా
చారముకంటెఁ బావనము సత్యముకంటె సుఖంబు నెల్లచో
సైరణకంటె మైమఱువుఁ జాగముకంటె యశంబు దుర్జనుం
జేరుటకంటె నెగ్గు మఱి చెప్పఁగ లేదు ధరాతలంబునన్. ॥౧౧౯॥

చ. కరిసన మోపి కృషి చేసినను గర్జునిఁ గొల్చిన హీనమాడినన్
దిరిసిన ధాత్రి రోసి పరదేశము వోయిన విద్య గల్గినన్
సిరి తనపూర్వజన్మమునఁ జేసినయంతయ కాక కల్గునే
పొరలిన వ్రేలఁ బద్దఁ దలపోఁతలు పోసిన వెచ్చనూర్చినన్. ॥౧౨౦॥

ఉ. శ్రీవిభుఁ డైనబద్దనృపశేఖరుఁ జేసిననీతిశాస్త్రము
క్తావళి శిష్టలోకహితక్షేమయ్యెయుఁ గావుత నాదునాటి కిం
దీవరగర్భుఁడున్ శశియుఁ దిగ్మమరీచియు భూతధాత్రియున్
దేవగణంబులుం బుధులు దిక్పతులుం గలయంతకాలమున్. ॥౧౨౧॥

ఉ. బద్దననీతి యెవ్వరు ప్రభాతమునం బఠియించిరేని వా
రద్దెస కేఁగిరేని తనయింట సుఖంబున నున్నయట్ల యా


పద్దళ వారయు శత్రులుఁను బంధుల గావున భద్రవాక్యముల్
పెద్దలు పెంపు చేసి కడుఁబెంపున నుండుదు రెల్లకాలమున్ ॥౧౨౨॥

క. పెద్దలనీతులలోపల
బద్దెనీతి యనునీతి పరమార్థము శ్రీ
పెద్దయగుఁ జదువఁగలిగిన
బుద్ధియుఁ బ్రాజ్ఞతయుఁ గలిగి భువిలో వెలయున్. ॥౧౨౩॥

గద్యము. ఇది శ్రీలక్ష్మీవల్లభశ్రీపాదపద్మారాధక కమలా
ప్రకులపవిత్ర సన్నగంధవారణ రాజరాజమనోజాంక
బద్దెనాఖ్యప్రణీతం బైనరాజనీతి ప్రకారం
బన్నది సర్వము సంపూర్ణము.



శ్రీ ర స్తు.



శ్రీ ఆత్మకూరి సంస్థానాధీశ్వరులవారి ప్రతిలో నున్న యధికపద్యములు ఇవి మూఁడాలుఁగు ప్రతులలోను లేవు వీనిలో ౧౨౧ , ౧౨౩ , ను మాత్ర ప్రతులలోఁ గలవు.



క. అతిమహిమోన్నతియును సం
పతియును జేయునది యన్యభామినిమోహ
స్థితి తంత్రములను మంత్రిన్
బతి సేయుట బుద్ధిగాదు బద్దెనరేంద్రా. ౧౨౪

ఉ. పాడికీనవాని నాటుమును పెంపుగఁ బూదినవాని గోయుమన్ !
గుడిగలవాని నొంపుమును గూడినవన్నియుఁ బాయఁ జేయుమన్
గలసినవెల్ల సేఁతమును గెల్పుకర్జము పెన నెమ్మమన్
మలసినిరాజా నృపులను మాంచెంచలె బద్దెనాంపతి. ౧౨౫

క. శ్రీశేష్వాది త్తజహూ
పాతిరమోన్నతము బద్దెనామాత్య బుధసు
ప్రీతిసునస్ముకృత నీచ
నీతులు రచియుంచు సభ మనీషులు పొగడన్. ౧౨౬

క. వినకేపఁ గూమిఁడాపన్నులఁ
గని నిర్ధనుఁడైననాడు కసపక శ్రీవన్
మనుచుండి యానిపతికి
పనిసేయఁగ ఘటుఁడు పేల బద్దెనరేంద్రా. ౧౨౭

క. భానుకులసూనుఁడునను
భూమతవిప్రముఖత బద్దెనాపతిఁ గవిన
స్థానికుఁడ లకే నీకు ల

నానో_క్తి నౌన_ర్థు నధిక సూత్న ప్రోక్తిక్. ౧౩౯

క. పరివారమువలె పేటికి
నరనాథుండు నాకుఁ గూర్చు నాపలదు సుమీ
నరనాథుంతూర్చికం బెను
బరివారముకూర్చి మేలు బద్దెనరేంద్రా. ౧౩౦

క. చేత నగువాఁడు వైరుల
కేతెఱఁగున వంగ సేని హీనుం డగునా
ఱేతము సిడి దా వంగద
పాతాళమునీరు తేను బద్దెనరేంద్రా. ౧౩౧

క. సతియును బతియును జెలిమియు
వితతముగా నడవదేని విడువఁగవలయున్
సతి రంభయైనఁగానియుఁ
బతి యింద్రుం డైనఁ జెలిమి ప్రాణం బైనన్. ౧౩౨

ఉ. ఏలినవాని నారథము నింతిని జీవధనంబు విద్యయున్
జేలఁగఁ బుచ్చి మైమఱచి త్రిమ్మటి నిత్యముఁ జూడకుండినన్
బోలఁగ దీవె యట్ల తనుఁ బొందిన మానును బొందునట్లు య
ప్పాలనుఁ డైన నొండ్లకును బాల్పడు నన్ననగంధవారణా. ౧౩౩

చ. ఒరుసతితోడిపాటమియు నుత్తముతోడివిరోధమున్ మహా
నరపతితోడిహాస్యమును నాగముపై శయనించునిద్రయున్
గురుల నవజ్ఞగాఁ బలుకు క్రూరుని సెచ్చెలి సేయువారికి
న్మరణము శీఘ్రమే కలుగు మానగుణోన్నత బద్దెభూపతీ. ౧౩౪

క. సుతుకడపను దనకూర్చిన
సతికడకును పేల్కడవు సుపూరుడుకున్

మతిమంతుల కేఁగఁజనదు మహిఁబద్దనృపా. ౧౩౫

క. సెలసెల కొక్కొక్కపని క్రొ
త్తలు క్రొత్తలు నగుట నవ్విధంబున ధరణీ
శుల కిల నూత్నప్రియము గఁ
గొలుచుట ఘటులకును నీతి కోవిదగభీమా. ౧౩౬

క. చాఁజాలిన దగ జీతం
బీఁజాలని రాజు గొలుతు రేల రణమునఁ గోఁ
పోఁజాలక నిల్చిన యటు
పోఁజాలక తిరిగి సేసిఁ బ్రోతురె నృపతుల్. ౧౩౭

క. నరపతి చెడఁడే తప్పని
పరివారము గాపువారు గాంతురె విద్యా
ప్వరకవి గాయకస ద్గత
పరివారము లేనినాడు బద్దనరేంద్రా. ౧౩౮

క. తగఁ బ్రోమువాఁడె దైవము
తెగఁబలికినవాఁడె వెట్టి తిమిరుం డౌఁగే
నెగఁ బెంచువాఁడె చుట్టము
గ్రామముల నరులకు వివేకచతురానమఁడా. ౧౩౯

ఉ. పట్టము లంచ ముంకువయు వైద్యము వేశ్యయుఁ బూటకూలియుఁ
జెట్టియు మెట్ట యున్నగతి చేనిము భోగము పన్నిదంబుఁ బై
పుట్టములుం గవీంద్రుఁ డునుపుం గృషి నాడిన నాడికోలు చే
పట్టున నబ్బుఁ గాని బడిబాలిన నబ్బను బద్దభూపతీ. ౧౪౦

క. క్షితి నవ్వ ధనము దాఁచఁగ
నతిశయముగఁ దనువు దాఁప నవ్విధి నవ్వున్
సుతు ముద్దాడఁగ నవ్వున్

బలిఁ జూచిన జారకాంత బద్దనరేంద్రా. ౧౪౧

చ. కొలువునఁ గొల్వఁగాఁ బలికిఁ గోపము వచ్చినఁ గాఁగియాచి తా
నిలువఁగ నిల్వఁగా ఋణము నిక్కము వచ్చిన నక్కటైన చోఁ
బిలువఁగఁ బిల్వఁగా నష్టము వీఁగుచు బోయిన మానఁగాఁదగున్
గొలువును గాణయాచియును గూర్మిసఖిత్వము గొబ్బుగొబ్బునన్.

క. పదివేలసురలు గొల్వఁగ
త్రిదికేశునింద్రునకు నేలఁ బాసెడు క్రిమికిన్
మదిలోనిమరణభయమును
బ్రతుకానయు నొక్కటిదె బద్దనరేంద్రా. ౧౪౩

చ వెరవరిగానివాని గడు వేసరుచుండెడువాని మాటలన్
పరసుఁడుగానివాని మతిచాలనివానిని లంచమిచ్చినన్
బొరసెడువాని బోయిమెస పొంది కెలుంగనివాని ధీరుఁడై
తిరుగనియట్టివానిఁ బనిఁ బంపినఁ గీడు వివేకభూషణా. ౧౪౪

ఉ. అక్కజమైన భాగ్యనిధియైన నరుం డొకరుండు పుట్టితే
నొక్కనివంక వేవురు ప్రయోజకు లౌదురు వాఁడు చిక్కితేఁ
జిక్కుఁదు రవ్వలో గణనఁ జేయఁగఁ బెట్టిన లెక్కఁ బెంపగాఁ
జిక్కిన సున్న లాక్రియని జేవ దొలంగి వివేకభూషణా. ౧౪౫

ఉ శ్రీరము నీరికై తనవిశేషగుణంబు నొసంగె నీయ నా
నీరు నుబాలకై దహననిష్ఠురకీలల నింకె నిండ నా
నీరువియోగమైన పగనే దగటార్చెవ నంచుఁ బొంగె నా
నీరు మరల్చిన న్మరలె నెయ్యము లిట్టివి రాజభూషణా. ౧౪౬

క. అనఘా విను ముద్యోగికి
ధనమొండెను కీర్తియొండె దగుచా నొండెన్
వినుము నిరుద్యోగికి మతి

ధనకీర్తులు లేవు చావు తథ్యం బరయన్. ౧౪౭

క. గో రంట గ్రావినీక్తకు
నీరంటినతలకు ద్రేగ మీయనిదారకున్
మూ రంటబద్ధబంధ్గకుఁ
బారంటనె తొలఁగి పొమ్ము బద్దనరేంద్రా. ౧౪౮

క. పతి యొఱుఁగక చెప్పినమన
పతివిషచుంబుగను దోఁచు నదిమొట్టిన్నన్
సుతుఁ జంపఁ జూచుఁగామిని
పతిగలయం జేయవేళ బద్దనరేంద్రా. ౧౪౯

క. తనమనవి తానె చెప్పిన
మనుజాని కం దేమిఫలము మహిలో వనజా
వన తనసుచముబు తానే
పనిగొనె నంకేమి సుఖము బద్దనరేంద్రా. ౧౫౦

ఉ. వేదముకంటె విద్య ~~[illegible]~~ దైవమున్
జాదులకంటెఁబూవులును జావ్నావికంటెను బుణ్యతీర్థముల్
జాదముకంటె వాదమును నుంకరికంటెను బాపకర్మమున్
లే దనుకంటెఁ గష్టమును లేదు మహిం బరపక్షభైరవా. ౧౫౧

ఉ. న్యాయము వాయుమున్ నృపతినాను సమస్తముపాడు పట్టముల్
వాయును నూరు పాను కులభామిని వాయును నిల్లు పాడు [illegible]
బ్రాయము రూపునప్పుడయుఁ బాయును దేహముపాడు ధర్మముల్
వాయును మూఁడులోకములు వా తసు నన్నవగంధవారణా. ౧౫౨

పై పద్యములలో ౧౪౪, ౧౪౫, ౧౪౬, పద్యములు బద్దభూపా
లునికృతిలోనివి గావని తోఁచుచున్నది.

ఆత్మకూరిప్రతిలోని పాఠభేదములు.

ప్రప్రథమమున నుండుసీసపద్యమునకుఁ బ్రదులుగా.

ఉ. పరువడి నాంధ్రభాష గల బర్హినీతియు సంస్కృతంబుతోఁ
బరఁగఁ బ్రతాపరుద్రనరపాలునిచే రచియింపఁబడ్డయా
నరవరునీతిసారము వినం జనువం గడుమంచి దంచు చె
చ్చెరఁ గవి నీతిపద్ధతులు చేసె వినోదము బాలబోధకుల్.

పద్యసంఖ్య-పాదము.

౧. ఈపద్య మొక్కప్రతిలోనే యున్నది.
౨. నీతు లెలమి.
౪-౨- ప్రజఁబలిపెంచునది పెరిగి
౭-౨- కరవిలసనభూషణములు.
౮-౩- స్వాదము.
౯-౩- దిష్టముగా.
౯-౪- దృష్టము సాధింప నొండుదీక్షలు గలవే.
౧౪-౧- మిగి యరవాలము.
౧౪-౩- మహాత్త్వము చెయ్యి బొంకు
* ౧౩-౨-౩- పాత్రీఁ, యాజ్ఞపాత్రీఁజన దధి.
౧౮-౩- హాదను దొరకునెడఁ
౧౯-౨- నీవి ఁబోటు ఁగఅపంచగు
౧౯-౩- బోటుగుణంబులు చెప్పుచుండఁగా
౨౦-౩- జ్ఞానం బది గరదునకును
౨౧-౨- వానిఁ బెట్టఁగా పగవక
౨౨-౪- నరు తెరువున నేలపోక

౨౪-౧- త్రన కెన్నాళ్ళుండియు

౨౫-౨- సత్త్రీకు

౨౭-౩-౪- లిని చెలిత్తు రతని సెయ్యురుఁ జనువారును బ్రజ నరేంద్ర

* చతురాననుఁడా

* ౩౦-౪- వదలమి మతి పతి కుదారవైరోచనుఁడా

౩౧-౩- ట్టొరులం దన్న సెఱుంగుట

౩౪-౪- న క్రియ యుక్తంబు

౩౬-౩-౪- తోడ తాపెనం బో రగునీతిమార్గ మిదినూనుట

౩౭-౨- రట్లుగా కథముతోడ

౩౭-౪- నవజ్ఞమై యెడరు సేయఁదగున్

౩౯-౨- తిమ్ములఁ దదాప్త

* ౪౦-౧- క్రూరుఁ బ్రజ విడుచు నోడఁగ సేరదు,

● ౪౩-౧- జగ మెఱుఁగ నమ్మగ మన్నది శౌచమున నీగి మగటిమి
సెఱుకా నన్నిటను నరులు నమ్మగ మన్నగ వలెఁ బతికి నితి
రయు మతిబద్ధన్నృపా

*౪౯-౩-౪- జంపుము నుండి రేని య మ్మండల మేల నుండు

౫౨- ఈపద్య మీ ప్రతిలో లేదు.

* ౫౩-౪- పతి కేవ యగున్

౫౪-౨- పతినలిగించినను దనకె భంగం బగు న ప్పతివతమె

* ౫౬-౪- కరణమ రమణీయ మంత్రడు గడ బద్ధన్నృపా

౫౭-౧- వివేకిని యట్టినరేశ్వరుండు

౫౭-౨- ప్పడరగు నేది

౫౭-౪- గ్రహనంబు బృహస్పతి

౫౮-౧- చిత్తముఁగూడదు తారు స్వేచ్ఛలె

౪౮-౨- నాథు వీ డొందలి పోవంగ (జూకుఁడు పోషకుఁడినర్ శేతుడు

౪౯-౧- చెంది యపాయ మెవ్వరికి సేయఁగనో పెషిభృత్యవర్గముల్

* ౪౯-౨- భూమి ప్రసిద్ధము

౫౦-౧- ఉఅరేనికొల్వకుండిన

-౨- యుండెనుపతి బల్మి లేశు మనియ భృత్యుల కొఱ
గామికి

౫౧-౨- సేని వలను గరాసిచ్ఛేదము

౫౪-౧- గడిసరి .

* ౫౫-౧- తనలేమినాడు నరసిన

* ౩- మనుచుండి

* ౫౭-

క. పనివినిసఁ గొల్వవలయును
బని వినఁడే దన్నుఁదానె పనిచిన వలయున్
బనివినియు వినని నరపతి
బనిచేయుభటుండు బేలు బర్వనరేంద్రా. ౧౨౮

క. పని డెలుపక వినవలయుఁను
బని డెలిపిన యంతనైన (బాటింపఁజనున్
బనివినని నృపతి గొల్చిన
మనుజుఁడు మనుజాధముండు మఱి బర్వనృపా.

౫౮-౩- దొరయును సీయున్ వెలిగా నరపతులను గొల్చుటేల,

౬౦-౨- కొలిచిన కొలు వియ్యలేనికువలయుపతులన్

* ౬౧-౧- సేరమి దొషతిన

* ౬౨-౩- మనమాతియఁజతిప్రజగా ననుచరుఁడట

౬౪-౧- దానగుణాంబ రొయుఁదును

౨- శాంగ మస్నేని యశంబు సత్యము

౭౫-౧- శ్రీయగు టేలం జొప్పడును జేకురు

౭౮-౨- గలవిద్యలు తాం బలుకులనె చూపుం గూరిమి కొలందులు

చెయ్యులనె మాపు

౭౯-౩- పరత్ర కలచని వానికి

* ౮౩-౧- తలమెంపు)కలందలు

౮౫-౩- డెందముగలుగదుగావున

౮౭-౧- కరముచిత్జ్ఞులచేగమి లూరులూరిమెకుందమ్ముందామె

౮౯-౩- బలమవసరంబు

౯౦-౪- హారముగాకుండనిలచునాబద్ధన్నృపా.।హారంబగుంగాక్రబహు

కునాసయుంగలచే (చెన్నపట్టణపుంబ్రతి)

౯౧-౪- పాయదు పెనులేమి.। పాయును సిరియెంత(చెన్నపట్టణప్ర)

౯౨-౧- దగినభోగము వలయున యదిమేరదప్పి

౯౨-౪- బొలియునుభూపతులకంద్రు

* ౯౪-౨- శతుఁడ మూర్ఖు దుర్వ్యసనియు కావరుండు

౯౬-౨- చవులుకలకరు. । చవులకడంగరు (చెన్నపట్టణప్రతి)

* ౧౦౦-౨-యాసవమచుండుజను దెతపడనిమనో వేఁన పడుంగీవ్వ

డు వేలనంగంబడునిమమంబడుట

౧౦౧-౪- తద్దకురంగడి

* ౧౦౪-౧-మాలంపభిమానియు

* ౧౦౭-౨- దుఃఖవాసనమఱియు

౧౦౯- ఈప్రతిలోలేదు

* ౧౧౧-౨- పురుషకారగుణుల్ శ్రీప్రాపింప (అ, చె)

౧౧౨- ఈపద్యమీప్రతిలోలేదు

౧౧౫-౧- దైవముచేతనువేల్పుమర్త్యుచే

* ౧౧౫-౩- సతినాథుభక్తిచే

* ౧౧౬-౨- త్రికులభామయచుట్టముబొంకకీడు

* ౧౧౭-౧- చెడ్డయెడ

౧౧౭-౩- నెఱితనపెంపెఱింగి

౧౧౭-౪- కోటిజన్మముల

౧౧౮-

ఉ. పేరుపుకంటె వింత మఱి నీతివిచారముకంటె బుద్ధి యా
చారముకంటె బావనము సత్యముకంటె మహావ్రతంబు సం
సారముకంటె మాయ గుణిసంగతికంటె సుఖంబు దుర్గుణం
జేరుటకంటె నెగ్గు మఱి చెప్పఁగ నెద్ది ధరాతలంబునన్.

౧౨౦- ఈపద్యమీప్రతిలోలేదు

౧౨౧- శ్రీవిభుఁడైనబద్దెనృపుచేసిననిర్మలనీతి

* ౧౨౨-౨- నీతియెనునీతిపరమార్థము

పై సంఖ్యలకుఁ బూర్వ ముంచఁబడిన నక్షత్రసంజ్ఞ యీప్రతిలోనిపాఠము దక్కినపాఠములకంటె మేలని సూచించునది.



పోలిక పద్యములు.

భోజరాజవిభూషణము.

క. తన నగరిలోన నుంచుక
యును భాండాగారమనుచు నునికి దగదు రా
జునకుఁ బ్రజలె భాండారం
బని యేమఱ కరయవలయు ననిశము వారిన్. ॥[illegible]॥

క. న్యాయపుటి తలపూవులు
గోయుట నట లెస్స దగదు కువలయపతి క
న్యాయము మది బ్రామ వాడిచినఁ
గాయలు వెసఁ గోయవట్టి కరణి దలంపన్ ॥౩॥౪౫॥

క. భూరమణుఁడు పేదైనను
ధారుణి నెచ్చోటఁ దగదు ద్రవ్యము వెదకన్
వారాశి వట్టిపోయిన
నీరొండొకచోట ఘటింప నేరఁగనగునే.

క. సమయముల నెంతు పరివా
రము మంత్రి నియోగిజనులరాయిడి నక్రము
చ్చిమి క్రేఁకికారయన్యా
యము లేకుండంగఁ బ్రజల నరయఁగవలయున్. ॥౩౫॥

క. కొంచియములె విన్నపములు
దండువ యర్ధార్జనంబు తెరువులె భృత్యుల్
మండుచు నునికియ లావుగ
నుండెడు భూవిభుఁడు ప్రజను నర్పాత మిలన్. ॥౧౫॥

క. పలచేయును డాచేయును
బొలుపుగ రత్నంబు గాజుపూసయు సరిగాఁ
దలఁచున్నృపునొద్ద నుండినఁ
జులుకన యగుఁ దప్ప దెంతవారుం డైనన్. ॥౯॥

క. స్థిరమతి నెప్పుడు నిజమం
దిరమున దౌవారమునను దెల్లమిగా సం
గరమునను గ్రమ్మన నే
నరుఁ డుండు నతండు ప్రియుఁడు నరనాథునకున్. ॥౧౦॥

క. ఏజనుల కాజ్ఞ సాలని
రాజును రాజేంద్రునాజ్ఞ ప్రకటింపనియా
రాజునకు గోడ వ్రాసిన
రాజునకున్ భేద మేమి ప్రాజ్ఞున కరయన్. ॥౧౧॥

క. ఏ నితనికి మాన్యుఁడ నని
భూనాథునికరుణ నమ్మి పొంగి భటుఁడు సే
వానియతి వదలు టొప్పదు
నానాఁటికిఁ గ్రొత్తమన్ననలు నృపతులకున్. ॥౧౨॥

క. ప్రవిమలవిక్రమపరుఁ డగు
నవనీశ్వరునంకతలమునందు రిపుశ్రీ
దవిలి కుటుంబినిపోలిక
నవిరళమై యుండు నెపుడు సంచితమహిమన్.

క. అరివధకుం దగుసంతతు
ధరణీశుం డోర్వవలయుఁ దక్కువయైనన్

నరుఁ డాఁట దయ్యు నుండఁడె
హరి గొల్వక దనంగఁ బడఁడె యను వగుదాఁరన్. ॥౧౩౧॥

ముద్రామాత్యము.

క. జనపతి యాత్మాయత్తుఁడు
నొనరఁ బరాయత్తపతియు నుభయాయత్తుం
డును గలరు వీరిలోపలఁ
దనరుపరాయత్తుఁ డధమతామసుఁ డరయన్. ॥౧॥

క. ధనధాన్యవాహనము లెడఁ
జన వీఁదగుఁ గాని యెట్టిచనవరి కైనన్
వనితలయెడ భూప్రజయెడఁ
జనువిచ్చుట బుద్ధిగాదు జనపాలునకున్. ॥౨॥

క. ఎవ్వని ప్రసాదమున సుఖ
మెవ్వనికిం గలిగియుండు నెల్లప్పుడుఁ దా
నవ్విభునికొఱకు మృతుఁ డగు
టెవ్విధమునఁ బుణ్యలోకహితము దలంపన్. ॥౩॥

గీ. దండనీతి లేక తక్కినవిద్యలు
గలిగనేని లేనిగతిన వొందు
రాజు దండనీతిరతుఁ డైనఁదక్కిన
విద్య లెల్ల నతని వెదకిపొందు.

గీ. ఆప్తసమ్మతముగ నఖిలకార్యంబులు
సేయువారి కెపుడు చేటు లేదు
ఆప్తుగా నెఱుంగ కాడినమంత్రభే
దనము నొంద కేల తక్క నేర్చు. ॥౪॥

ఉ. తనకును దుష్టవేదన మొగింగొను టెంతయు దుష్కరంబుగా
కనుపమనీతికోవిదుల కారయ నెందు నసాధ్య మొందునే
యినుమును నీరుగాఁ గరఁగరే మదకుంజరమస్తకంబునం
దొనర మదంబు వెట్టరె సమున్నతవృత్తి నుపాయసంపదన్. ॥౧౭॥

గీ. పెద్దయైనయినుపముద్దఁ దా నొకరేఁత
తీవసైన నెట్లు త్రెంపనేర్చు
నల్పమైన నదియు నతిశితధారచేఁ
ద్రెంపనోవు నెంతదృఢముసైన. ॥౧౮॥

క. పన్నువువానివిచారము
సన్నపుఁబనులందుఁ గాక చతురంబగునే
మిన్నందెడైన విందుమె
చెన్నుగఁ జలపూఁది రణముసేసినవారిన్. ॥౧౯॥

వ. మునుకొని దేశకాలబలముం దగ దైవబలంబు గల్గఁగా
మొనసి విశేషమూలబలమున్ నిజబాహుబలంబు నచ్చి పై
చని రిపులన్ జయింతు రని శత్రుల కిన్నియుఁ గల్గియున్నచోఁ
జెనయక దానమానములఁ జేసి జయింతురు నీతికోవిదుల్. ॥౨౧॥

నీతిసారము.

గీ. అజ్ఞ లేనినృపుఁడు సరయఁ జిత్తరువులో
నున్నరాజుఁ జూడ నొక్కరూప
యానఁ ద్రోయు సుతుని నైనను దండింప
కున్న రాజ్య మేల నుండుఁ జెపక. ॥౫౦॥

క. దండము లేకున్నను బ్రజ
లొండొరువుల నాక్రమింతు రుచితస్థితిమై

నుండవు దుర్గాశ్రమములు
దండింపని భూమిపతికి ధర యేర్పడునే ॥౮౯॥

క. జనపతి పర్జన్యునిగతిఁ
దన భూప్రజఁ బ్రోవవలయుఁ దగఁ బ్రోవఁడయేఁ
దనుఁ బాసి పోవు నా ప్రజ
ఘననీరసనరసిఁ బాయుఖగముల భంగిన్. ॥౯౦॥

క. ఆపదలఁ జెందు ప్రజలను
భూపతి మొదలిచ్చి మనుపఁ బ్రోవఁగఁ జనుఁ దాఁ
జేపట్టి విడువవలవదు
భూపతికిఁ గుటుంబ మనఁగ భూమియ కాదే. ॥౯౧॥

క. కీడు సేయువానికిని మేలు సేయుటఁ
మానులగుణము గాక జనుల నెల్లఁ
బ్రోచువాఁడు కల్లరుల నాజ్ఞ వెట్టుట
యాగపశువిధంబునట్లు కాదె. ॥౯౨॥

గీ. ఎంత వాఁడలియున్న నేరంపములఁ జీలు
గులును దాడుకృత్యములను నగునె
యితరు లెంచదైన నేలిక కధినులై
చేయుపనులు పూని చేయఁగలరె. ॥౯౩॥

క. జూదమును బన్నిదంబును
వాదును బలితోడఁ దేఁడవలవదు కడుఁ బో
రాదయ్యె నేని భృత్యులు
భేదము గాకుండ గెలుపు పెనుపఁగవలయున్. ॥౯౪॥

క. ధనమును బ్రోతశ్లాఘ్యయము

వనితాజనయౌవనంబు వంచినయన్నం
బును గడుమూర్ఖస్నేహం
బును నిల నివి యల్పకాలభోగ్యము లరయన్.

క. దూరము వ్యవసాయకులకు
భారంబు సమర్థులకును భాసురవిద్యా
పారగులకును విదేశము
వైరము ప్రియవాదులకును వసుమతిఁ గలదే. ॥౧౦౧॥

గీ. విమతులా వెఱింగి వెలివేది తోడరుట
మిడుత లగ్గిమీఁదఁ బడినయట్లు
తోడులేక యధికుఁ దొడరుట యంబుధిఁ
గలము లేక యీఁదఁ గడఁగినట్లు ॥౩౬॥

ఉ. కొందఱి మేలమాడుటలుఁ గొందఱి వావులు దేర్చి పిల్చుటల్
కొందఱి ముద్దుసేయుటయుఁ గొందఱి నెయ్యపుఁజూపు నూచుటల్,
కొందఱి నాత్మభావమునఁ గొందఱి మన్నన భృత్యులందు ని
ట్లొందఱి నన్నిభంగుల నృపాగ్రణి వశ్యులఁ జేయఁగాఁదగున్.

ప్రాచీనకామందకము.

ఉ. జీతము గోరి విన్నపము చేసిన లేచి తొలంగిపోవు న
త్యాతతవృత్తి నొండువల నడ్డము సేయుచు నిల్లువెళ్ల ను
ద్భూతిఁ దొరంగనీఁడు ననుదించన దోషము లెన్ని నెన్ని య
జ్జీతము మాన్చు మాన్చి మఱిచేరుట చెట్టగఁ జేయు నెమ్మెయిన్. ॥౬౩

ప్రాచీనపంచతంత్రి.

గీ. పరులవలనఁ గాసిపడుచుండెఁ దనప్రజఁ
బూని యరసి ప్రోవఁజేని రాజు

రాజు గాఁడు వాఁడు రాజసింహాసనంబున
జగతిఁ బుట్టినట్టి జముఁడు గాని. ॥౩౯॥

చ. బలియుఁడు నీతిమార్గపరిపాలుఁడు భూపతి గాక యుండియున్
దలఁపఁగఁ గర్ణధారరహితంబగు నావయుఁబోలె నుండు న
య్యిలఁ బ్రజ గాన నట్టిగతిఁ శిశుఁడు పెన్నది భిన్నమైన య
క్కలమును బోలె వేగమె తెగన్ విడువంబడు నెన్నిభంగులన్.

క. విను గోపాలుని క్రియ గాఁ
పసుధేనువుచేత విత్త మనుదుగ్ధంబున్
గొనవలయు నిత్యమొయ్యొ
య్యన ఫలతోషాదికముల ననునీసునకున్. ॥౪౦॥ ౬॥

క. సమబలుఁడును మత్స్యజ్ఞుఁడు
సమరాజ్యసమన్వితుండు సప్రశోద్యముఁడున్
సమధనుఁ డైనఁ బటుం బతి
సమయింపం జేని తాన సమయు నతని చేన్.

చ. అలమి రణంబునం బడినయాతని సంతతిఁ బ్రోవఁ జేని చే
కులునట జీవితంబు గొని ఘోరరణంబున నోడివచ్చినన్
బలుపడియుండెనేని జనపాలుని దిక్కున నంతపక్కయున్
వెలిపురు జెడ్డపాపములు వెళ్లు నె యీ వనిలోన సేవకున్. ॥౪౨॥

క. మానుగఁ బతి పనిచినఁ దమ
చేనది గాదనక వేగఁ జేకొని యనలం
బైనఁ జొరనలయు నంబుధి
యైనను నీఁదంగవలయు నర్థిన భృత్యుల్. ॥౬౩॥౫౭॥

క. నల్లకాటి నిచినవానికి జెప్పక
వారు గెలరె యెంతవారికైన
నట్ల పెట్టలేని యవనిపాలకునొద్దఁ
బట్టియుండక్షేరిపుడు పరిజనములు ॥౧౨౬॥

క. శ్రీయుతు లగునరనాథులఁ
బాయక సేవింప గంటుపాపాత్ములకున్
వేయేల లేఁయుచేఁతయ
ప్రాయశ్చిత్తంబు సుమ్ము పరికింపంగన్. ॥౧౨౭॥

క. బలుగొలుదు వోలె నెండకుఁ
జలికిని వానకును నోర్చి జనపతి నెన్వాం
డెలుఁబడఁ గొలుచును వానికి
బలనొప్పఁగ సిరులు దాన వచ్చి ఘటించున్. ॥౧౨౮॥

క. పొసఁగిన సేవకు నెఱుఁగని
పను శ్రేత్రులు డె. తదొడ్డవాఁడైన నొగిన్
గుసుమ ఫలసిద్ధి తైనను
వెచ్చ జెట్టును పెంచినట్లు విడువఁగవలయున్. ॥౧౨౯॥

క. సేవ యొనరింపఁగ రాజాను
సేవించరు బుధులు గాక సేవించినఁ ద
త్సేవ యది నప్పటిఁ బెట్టిన
యావిత్తుబోలె వ్యర్థమై చెడిపోవున్. ॥౧౩౦॥

క. జాఁకరికి సేవ మాన్పఁగ
నన ఎవ్వఁ డీవాలంబును నాతఁడు లోకం

ఘనుఁ బట్టాబులు చెంద్రి
విరుగు ప్రత్యూహముల శేనివృషభముఁ బోలుక్. ॥౧౩౬॥

చ. అమలబలాఢ్యుఁ డైన నరుఁ డాఅతిదేశము నేఁగియుక్ స్వదే
శమునను పోలె నొప్పి మనుశాతనఖంబులశక్తియె యర
ణ్యములను నేఁగినం దివిరి యచ్చట సింహము కుంభికుంభమాం
సము తినుఁగాక యాఁకొనినచక్కటిఁ బూరికి నజ్జుసాఁచునే.

క. బలమును గుణమును శీలము
బలమును సత్యంబు సాహసంబును ధృతియుక్
గల్గుగని పురుషుని సదనీ
స్థలిలో పలుఁ దృణము గాఁగఁ దలఁతురు మనుజుల్.

పురుషార్థసారము.

క. భూతలపతి వితతాజ్ఞా
జ్యోతిఁ బ్రసర్తింపకున్న సూర్యాగ్నులకౌ
జ్యోతులు వెలుఁగవు గాన వి
చేతనముం బొందె సృష్టి చీఁకటి గాదే

క. సతతసుఖానుభవంబులు
సతిరయనిధనములు నృపతియాశ్రితజనసం
తతికైన లేవె ధరణీ
పతి కాజ్ఞయ గాక రాజ్యఫలము దలంపక్. ॥[illegible]॥

క. పసరము పసరము పులి పులి
బిసరుహసంభవునిసృష్టిపెం పెంత మహిం
బసరముఁ బులి చేయుఁ బులిక్
బసరముగాఁ జేయు నృపతిబలమది గాదే.

క. రాజన్యైన సింహము గను భూ
భుజుమన్నన గలుగునట్టి పురుషుం డరయన్
రాజ మంగు సింహంబును భూ
భుజుమన్నన లేనియట్టి పురుషుండు వలపన్.

ఉ. రాజు నిజప్రజాసమభిరక్షణ మెప్పుడు సేయు భూజనుల్
రాజున కర్థవృద్ధియు ధరం బహుభంగులఁ గూర్తు రిందులో
రాజభివృద్ధికంటె జనరక్షయ యుత్తమ మెందు భూజనుల్
రాజనురక్ష లేక చెడి రాజభివృద్ధి యొనర్ప నేర్తురే. ||౮||

క. చాలఁ బ్రజఁ బోషకరయె యరి
గోలాసం బాఁడి తప్పికొనుచుండెనుభూ
పాలకుఁడు కుప్పఁ జిచ్చిడి
ప్రేలలు వెదకికొనితినెడు చేల తలంపన్, ||౪౯||

క. ప్రజఁ జెఱిచి కూడఁబెట్టిన
నిండధన మది పలయు వ్యయము నిచ్చలుఁ జేయన్
ప్రజయును ధనమును బోలిసిన
భుజబలమున నిలువఁబలమె భూపతికెంతున్. ||౫౦||

క. గురులను గులవృద్ధుల భూ
సురుల ననాథలను బుధులఁ జుట్టంబుల నా
తురులను దీనులఁ గరుణా
పరుఁడై రక్షింపవలయుఁ బార్థివుఁ డర్థిన్. ||౫౧||

క. ప్రథమపతు లర్థ లక్షం
బడిగిన సరిస్నపులు కయ్య మడిగినఁ గడుగీ
డ్పడి భయభీతులు శరణం

బడిగిన నిచ్చటనెమె ధర్మ పనికి మునీంద్రా. ॥౧౬॥

ఉ. జనలక్ష్మికి ధనలక్ష్మికి
ననుపమసుగుణధర్మలక్ష్మి కార్యమూలం
బన యాత్మరక్షణమునవక
జననాథుడు సేయవలయు సతతము ప్రీతిన్.

క. ప్రథమపతి చేత జీతము
కుడిచినబుణ మెల్ల నీగికొనక దనయంతన్
జెడ నున్నప్రాణ మనిలో
విడువక పోనాడునటువు పేదరు గాడే. ॥౧౮॥

క. సుతులకుఁ దలప్రాపుగ భూ
పతిబుణమునఁ బోయి తెవులుపడిచచ్చి యథో
గతిఁ దొరగుకంటె భటునకు
శతమఖపురిఁ జాఱుగొనుట చావని నరుదే.

క. పతి కీ డైనను భృత్యుఁడు
పతిహితుఁడై యుండవలయు బ్రతుకఁగ రాకా
పతిఁ బాసి చనిన వేఱొక
పతియైనను బోచుఁ దొంటిపతిహితుఁ డనుచున్. ॥౧౯॥

చ. పలుకుల వెట్టివంబులకుఁ బాత్రము మెఱుఁగమి కెంతపస్సినన్
దలఁపమి కిచ్చి తప్పుట కుసారపువృత్తికి శౌర్యశక్తి భ
క్తులను మనంబులోనఁ బరితోషము వొందక యున్కి గా
త్మలో నలసి పరిత్యజింతు రెవకా నెడ నేలినవాని సేవకుల్. ॥౨౦॥

క. గడి నున్నపన్నిశబలుతో

నొసటను వ్రాసియున్నది గాని యోగ్యవానిన్
గనుగొనుచు దెచ్చి చేర్చిరం
జెప్పం గానుం బొడుసునింతుం జిచ్చిడిన క్రియన్.

క. కులు నొంగిం జంపనిదెచు సా
ధులు బహుక్రియం బంపినట్లు దొరకొనినను గో
ల్పుగ జంపనిదే చాలదె
తలపున గోసమితి వేఱ చంపంగ నేలా.

ఉ. నష్టికై నీవు గోసంపగదు పాపము సేయంగలేదు వంచనన్
వెడ్డుచితంబు గాదు పరుకోడినయట్లు ధనంబు చెప్పచున్
గొట్టుగ నిష్టమందుగదు దోషము లెన్నుట నీతి గాదు వె
న్నొడ్డంగ గొండెములు విసుట లెగ్గుసేమము కోరనేనియున్ ॥ర౨॥

ఈ పద్యములకడ నుండు సంఖ్యలు బద్దెనీతిలోని పద్య
సంఖ్యలను బోలికచాయ చూపును.



లఘుటీక.

దీనిలోని సంక్షిప్త పదాలకులోని పద్యసంఖ్యలు తెలుపును.

౧. ప్రోవ = ప్రోత్సాహము. కావ్యోపములానమును = కవిప్రశస్తి.

౨. బద్ధ యను పదమే యొకారపదవ్యాసముగానే ప్రతులలో నెల్లఁ గలవు.

౩. పెంపు = ఆధిక్యము.

౪. ప్రోపు = రక్షణము.

౫. పురంధ్రి = ఇకారాంతము గలది.

౬. ఒప్పు = అందము.

౭. పెఱపతికి = ప్రజానురాగము సంపాదింపని రాజునకు.

౯. ఒంకు = దుష్టనిగ్రహశిష్టపాలనము సేయకుండుట.

౧౩. జొత్తిల్లఁజను = తొందరపడి బంచి యనుభవించుట.

౧౪. అలుపు = ప్రత్యుత్పత్తి.

అలుపు = వాక్చాతుర్యపుమేటి. [illegible] = సీమలు.

౧౭. [illegible] = [illegible].

౧౯. సీరి = దానము, [illegible] = [illegible], పోటు = పొందువట.

౨౦. [illegible] = [illegible].

[illegible] = [illegible], [illegible] = వంటపని

౨౧. [illegible] = [illegible].

౨[illegible]. [illegible] = [illegible] గానిది.

౨[illegible]. [illegible] = [illegible]

౩౨. [illegible] = [illegible].

౩౫. [illegible] = [illegible], [illegible] = [illegible].

౩౭. ప్రరులు = ద్రవ్యము "ప్రరుడు గలఁ డిచ్చు నని తన ప్రరులెల్లఁ గక పిల్లు మేముఁ బుడుకక తాను బురుల పొడి కట్టి మెఱయుచు బురు లీకయు తక్కెపోయెఁ బురినమ్మిక్రియత్ " కుమా. ఆ-౧.

౩౯. దాత్రము = కొడవలి

౪౫. రోయక = వెదకక, కాపున పొలియించు = కాఁపునే కష్టపడుచు.

౪౭ వారివారి = వారిబంధువుల, వేఱులేని = అనాథు లగు.

౪౯ కొండికమీను = చేఁపపిల్ల. ప్రేకము = భారము.

పోల్చిచూడుఁడు. " ప్రజాం దండధరాభావే మాత్స్యం న్యాయం శ్రియం త్యమూః । గ్రస్యతేం౽తః ప్రదుష్టేన విబలోహి బలీయసా "
అని జినసేనునియాదిపురాణము. ౧౬ - ౫౨

౫౩. క్రచ్చ = నీచుఁడు

౫౪. అలిగి = కోపించి.

౫౭ మల్లసడు = మల్లుఁడు

౬౧. ఉఱువు = క్షేమము

౬౩. తేజము = పరాక్రమము

౬౪ గడు = కఠినమైన . పడువు = పొందుట

౬౯. పరత్ర = పరలోకసుఖము

౭౦. కెలసము = పని

౭౨. అనవస్థితుఁడు = వ్యవస్థలేనివాఁడు

౭౫. శ్రీయగుట ఏల చెప్పను. పాయుమ = లక్ష్మి వదలిపోఁగా.

౭౮. కూడుములు = కలిప్రాప్తి.

౪౨. అనవస్థితుఁడు = చంచలచిత్తుఁడు " రూప మారోగ్య మైశ్వర్య మిష్టబంధుసమాగమః ప్రియాంగనారతి శ్చేతి సర్వ మ ప్యనవస్థితం ,, అని యాదిపురాణము - ౧ - ౫౫ .

౪౯. పరత్ర = పరలోకసుఖము.

౫౧. దొర = రాజు.

౫౨. కరిసనము = పైరుపెట్టుట

౫౩. తలకెడపై = తలవంగునట్లుభారమై. తలవెంద్రుక లనుపాఠము మేలు

౫౫. పంద = పిఱికి,లోభి

౫౮. ఒరులయొకిమెప = ఇతరులయైశ్వర్యమునపు. ఒడమె యని పాఠాంతరము.పురులు = ద్రవ్యము. అన్యులద్రవ్యవిషయమున నెల్లరుం దానశీలము నేర్పుట కుచితజ్ఞులు, తమద్రవ్యవిషయమున నితరులు యాచించిరేని యాశీలము ననుష్ఠింప రనుట

౫౯ సెగ్గము = సౌందర్యాభిమానము , రోత.

౬౦ ఎగచి = లేచిపైపడి

౬౧. ఒడిచిన = మించినయెడల, దలము = ఐశ్వర్యము

౬౨. చేతం గలపురులు = చేతిలో నున్నయర్థము , దేహసౌభాగ్యమును.

౬౩. సైరణ = ఓర్పు.

౬౪. చెడితి మని వగవఁ జనునె, చెడ మని వీఁగఁగఁ జనునె అని యన్వయము.

౬౫. పిసిఁడి = లోభి, పేదులు = వెఱ్ఱి, ఖాండసుఁడు = కేవలవేదాభ్యాసజడుఁడు

౯. వలను = నేర్పు " వలను గలదేని రూపేల వలను గలి రూపు గలదేని వల నేల,, కుమా.౭౮. కళోవరు = ప్రేమిం రు. "కలుచుటదోషమే మగలఁ గల్వక యాండురుఁ దొల్లి యా డురం గలుతురె తక్కలేక నినుఁ గల్చుట నేరమిగాఁ దలంచి కుమా-౭-౮. "కర మర్థి నినుఁ జూచి కనుకలిఁ గలిచి పడఁతులకల్వ నిష్ఫలము గాఁగ" కుమా.౭-౪.

" కలువక వలవక తమలో" కేయూ.౭.3.

౯౯ కూర్పమి = ప్రేమింపకుండుట. " ఓలము లేదు కూర్చు న యూఅడి యుండితిఁ గూర్మియెల్ల నేఁ డాలము సేసి నన్నుఁ డయాకులఁ బెట్టి మన్కప్రియుండు,, కుమా. ౭.౧౦

౯౯. ఒప్పు = సౌందర్యము

౧౦౧.కుఱంగట = సమీపము

౧౦౨వగచెడు = ఆలోచించెడు " వగవ మనుష్యమాత్రమున వానికి దశ . ౭ .

౧౦౪.అభిమానియె = స్వాభిమానము గలవాఁడు. పల్కనివాఁడు = దూషింపనివాఁడు

౧౦౫.ప్రాణము = ప్రియతమము " వీణాగానము వెన్నెలతేట రా మీఱఁగా రమణులయాట ప్రాణమైనపినబ్రాహ్మణువీట జాణల మెత్తురు జాఁజఱపాట ,, సోమునివసంతవిలాసము.

౧౦౬.దుఃఖవాసన = వాసనాబలమువలనఁ గలిగినదుఃఖము

౧౧౨.దీనిచాయఁ గలపద్యము సుమతిశతకములోఁ గలదు

౧౧౫.సూనృతి = సత్యవంతుఁడు ,నాథుభక్తి = పెనిమిటియందుభక్తి

౧౧౮.అఱమఱ లేక చెడ్డయెడ = నిస్సందేహముగాఁ జెడినప్పుడు.

అఱమఱశబ్దమున కేప్రాపును లేక యని తోఁచుచున్నది. పూ ర్వాకమీప్రయోగంబులు మృగ్యాంబులు.

౧౧౯.మైమఱువు = కవచము.

౧౨౦.కరిసనము = పైరుపెట్టుట, తిరిసిన = భిక్షమెత్తినను

౧౨౧.ఇందీవరగర్భుఁడు = విష్ణువు

౧౨౨.భద్రవాక్యముల్ = భద్రభూపతివాక్యము లని ధ్వని

౧౨౫.మాలకరి = పూలతోఁటవాఁడు

౧౨౬ ఈపద్యము సేవకపద్ధతికి మొదటఁ గొన్నిప్రతులలోఁ గలవు.

౧౨౭.ఇది లోకనీతిపద్ధతికి మొదట నున్నది

౧౩౩.ఆరభము = మొలకపైరు

౧౪౦.వట్టము = వడ్డీ, బడిబాళి = తేరకు ?

౧౪౨.కాణయాచి = చిరకాలవాసస్థలము

౧౫౧.పురవిద్విషుఁడు = శివుడు.మురవిద్విషుఁ డనుపాఠము మేలు.



అశుద్ధసూచిక.

పుట-పఙ్క్తి	అశుద్ధము	శుద్ధము
౧-౧౦	డళనొప	డళనోప
౨-౫	వ్రోవు	వ్రోవు
౩-౪	గుణ కలిగి చెలువుంక	గుణ మలిగి చెలువుంగ
౩-౧౭	పొత్తిం	పొత్తీఁ
౩-౧౮	పొత్తున	ఁబొత్తీఁ
౭-౨	వడలని	వడలమి
౧౩-౮	నొడువుల	నుడువుల
౧౫-౮	శ్రీయగుఁడెల్ల	శ్రీ యగు చేల
౧౫-౯	పాయుఁడు	బాయుడు
౧౮-౧	సెగ్గము	సెగ్గము
౧౮-౪	లెగసి	లెగచి
౧౯-౫	పిసిని	పిసిఁడి
౧౯-౬	పామరవ్యసని	మూర్ఖ దుర్వ్యసని
౨౦-౧౫	యభిమానమె	యభిమానియె
౨౧-౧	కాలముం	కాలముల్
౨౧-౪	శక్యమే	శక్యుఁడే
౨౧-౬	వారణ మ	వాసన య
౨౨-౧౬	నూన్నతుచే	నూన్నతిచే
౨౨-౧౭	సాధుశక్తిచే	నాధుభక్తిచే
౨౩-౫	చేడెయొడ	చెడ్డయొడ
౨౪-౧	భద్రవ్యాకుల్	భద్రవాక్యముల్
౨౯-౧౪	పురపద్విషునుషేలకంటె	మురవిద్విషుకంటెను వేఱ
౨౯-౧౯	పాడుఁలేరు	పాడులేఁ

విస్మృతకవులు.

ఈ పేరిటనతిమనోహరములైన ప్రాచీనకావ్యములు ముద్రింపఁబడును. నన్నయతిక్కనాదులకుఁబూర్వులు పెక్కుకవులు కావ్యరత్నములు వ్రాసి యుండుట తెలియుచున్నది. వీనినిమంచికాగితములపై మాశక్తి ననుసరించిశుద్ధప్రతులుగా నిపుడస్తంగతములగు ప్రాచీనపదములర్థమును ద్రవిడకర్ణాటాదిభాషలలో వానికింబ్రయోగములును నితరకవిభావములలో సాదృశ్యముగలదేనినుదాహరణములును గూర్చి ముద్రించుచున్నారము.

1 క్రీడాభిరామ మనువీధినాటకము వెల ౦-౮-౦

2 కుమారసంభవము - వేంకటాదిత్యుఁడనుసూర్యవంశరాజుచేఁ బ్ర
ప్రణీతము. ప్రథమభాగము - ౭ ఆశ్వాసములు. ౧-౦-౦

3 నీతిశాస్త్రముక్తావళి-భద్రభూపాలవిరచితము ౦-౮-౦

4 పరతత్త్వరసాయనము-ఫణిభట్టప్రణీతము అచ్చులోనున్నది.

5 ఉదయనోదయము-సూరనవిరచితము.

పైచెప్పఁబడినకావ్యములలోఁగుమారసంభవము చాల మేలైనది. ఆంధ్రభాషలో నపూర్వపదములుకోరువారును గవితారసమిట్టిదని యెఱుఁగఁగోరువారును సంకీర్ణములుగాక శుద్ధాలంకారములకు లక్ష్యములు వెదకువారును ధ్వనివ్యంగ్యలక్ష్యములను నన్నయభట్టారకునకుఁబూర్వకాలపు వ్యాకరణలక్ష్యముల నన్వేషించువారును, జాతీయములైనప్రయోగములు కోరువారును జరిత్రకారులును, దీనినిజదివి తీరవలయును.

పైగ్రంథములుకోరువారు చెన్నపట్టణము నారాయణమొదలివీధిలో
82 నెంబరుగలగృహములో మ-రా-రా-శ్రీగబ్బా-పార్థసారథి
శెట్టిగారి పేరటఁగాని వనపర్తిసంస్థానమునకుఁగాని
వ్రాసి తెప్పించుకొనవచ్చును.

